క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్

17-10-2026

వెల: రూ.5/-

పేజీలు: 10+10

సంపుటి:16

సంచిక: 207

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

తెలంగాణ ప్రజలకు గుడ్ న్యూస్!

500 గజాలలోపు స్థలాల క్రమబద్ధీకరణ

పేద, మధ్యతరగతి వారికి ఊరట

కాంగ్రెస్ ప్రభుత్వ సంచలన నిర్ణయం



క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: తెలంగాణలో పేద, మధ్యతరగతి వారికి గుడ్ న్యూస్. ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు నిర్మించుకున్న వారికి కాంగ్రెస్ ప్రభుత్వం తీపి కబురు అందించింది. గత ప్రభుత్వ హయాంలో అమల్లోకి తెచ్చిన జీవో 59 కింద వచ్చిన

ఎల్బీనగర్ టు హయత్ నగర్!

7.1 కిలోమీటర్ల డబుల్ డెక్కర్ కారిడార్

ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు లైన్ క్లియర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్మాణం



2లో



గులాబీకి కొత్త అస్త్రం!

తెలంగాణ గడ్డపై ఓటు చోరీ బహిరంగ సభ

ఈవీఎంల విశ్వసనీయతపై సమరభేరి

రాజీనామాలకు బిఆర్ఎస్ పట్టుబట్టే ఛాన్స్

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: దేశవ్యాప్తంగా ఈవీఎంలపై జరుగుతోంది కాంగ్రెస్ పోరాటం. అయితే తెలంగాణ గడ్డపై ఈవీఎంల విశ్వసనీయతకు, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా భారీ ఓటు చోరీ బహిరంగ సభ నిర్వహించాలని కాంగ్రెస్ భావిస్తోంది. అయితే ఇది ప్రధాన ప్రతిపక్షమైన గులాబీ పార్టీకి ఊహించని ఒక రాజకీయ వరంగా మారబోతోంది. రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకుని

- మిగతా 2వ పేజీలో

డిండి ప్రాజెక్టుపై డీకే అరుణ ఫైర్..



రద్దు చేయకపోతే ఉద్యమమే!

డిండి ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేయాలని బీజేపీ ఎంపీ డిమాండ్

పాలమూరు రైతుల నీటి హక్కులకు భంగం కలుగుతోందని ఆరోపణ

పెండింగ్ సాగునీటి పనులు పూర్తిచేయాలని ప్రభుత్వానికి సూచన

వెనక్కి తగ్గకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనకు సిద్ధమని ప్రకటన



మందుబాబులకు షాక్!



తెలంగాణలో మందుబాబులకు షాక్. మద్యం ధరలు పెరిగాయి. గత కొంతకాలంగా మద్యం ధరల పెంపునకు సంబంధించి చర్చలు జరుగుతున్నాయి. అనేక ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. ప్రస్తుతం విక్రయిస్తున్న 352 విదేశీ మద్యం బ్రాండ్ల ధరలను ప్రభుత్వం సమీక్షించింది. టెండర్ కమిటీ సమర్పించిన నివేదిక, సిఫారసులను పరిశీలించిన అనంతరం ధరల సవరణకు ఆమోదం తెలిపింది.

తెలంగాణలో మద్యం ధరలు పెంపు

352 విదేశీ మద్యం బ్రాండ్లపై..

ప్రభుత్వం కీలక ఆదేశాలు

క్రైమ్ మిర్రర్, హైదరాబాద్: ఈనెల 12 నుంచి కొత్త ధరలు అమల్లోకి వచ్చినట్లు అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. తెలంగాణలో విదేశీ మద్యం ధరలు భారీగా పెరిగాయి. బ్రాండ్ ను బట్టి ఫుల్ బాటిల్ పై 30 రూపాయల నుంచి 100 రూపాయల వరకు ధర పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సగటున ఆరు శాతం వరకు ధరల పెంపు ఖరారు చేశారు. పెరిగిన ధరలు ఎప్పటికీ అమల్లోకి వచ్చాయి.


- మిగతా 2వ పేజీలో

వామ్.. ఎగిరే కారు!

టెస్లా సరికొత్త ఆవిష్కరణ

రాకెట్ సైన్స్ టెక్నాలజీతో ఆటోమొబైల్ రంగానికి అనుసంధానం

ప్రపంచవ్యాప్తంగా ఫిదా



క్రైమ్ మిర్రర్, ఇంటర్నేషనల్ డెస్క్: ఎలక్ట్రిక్ వాహన రంగంలో సరికొత్త సంచలనం నమోదయింది. సరికొత్త విప్లవానికి తెర లేపుతూ టెస్లా సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న నూతన తరం రోడ్ స్టర్ స్పోర్ట్స్ కారును అధికారికంగా ప్రదర్శించింది. అమెరికాలోని టెక్సాస్ లో ఉన్న స్పేస్ ఎక్స్ యుసిలిటీలో నిర్వహించిన వేడుకల్లో.. ఎల్లన్ మస్క్ ఈ కారును ప్రపంచానికి పరిచయం చేశారు. సాధారణ కారులా కాకుండా.. సైన్స్ ఫిక్షన్ సినిమాలను తలపించేలా

సెక్షన్ 22 ఏ ప్లాట్ లకు మోక్షం!

సరికొత్త సాఫ్ట్వేర్ తో ఆ జాబితా నుంచి బయటకు

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సరైన అనుమతులు, అప్రూవ్డ్ లేఅవుట్లు ఉన్నప్పటికీ... సెక్షన్ 22ఏ చట్టపరమైన ఆంక్షలు కారణంగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి.

- మిగతా 2వ పేజీలో

దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు దంపతుల..

ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు, సారె సమర్పణ

కనకదుర్గమ్మను దర్శించుకున్న సీఎం దంపతులు

పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అధికారులు

దర్శనం అనంతరం వేదాశీర్వచనం, తీర్థప్రసాదాలు

విజయవాడ, అక్టోబర్ 16: దసరా శరన్నవరాత్రుల వేళ విజయవాడ ఇంద్రకీలాద్రిపై భక్తిశ్రద్ధలు వెల్లివిరిశాయి. రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,

3లో



ఖైరతాబాద్ ఉపఎన్నికలో మా సత్తా చూపిస్తాం..

ఖైరతాబాద్ బరిలోకి కవిత పార్టీ.. బలమైన అభ్యర్థి కోసం కసరత్తు

ఉపఎన్నికలో పోటీ చేస్తామని తెలంగాణ రక్షణ సేన ప్రకటన

దసరా రోజున ఎమ్మెల్సీ అభ్యర్థి పేరు వెల్లడిస్తామని కవిత వెల్లడి

రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని వ్యాఖ్య



హైదరాబాద్, అక్టోబర్ 16: ఖైరతాబాద్ అసెంబ్లీ ఉపఎన్నిక తెలంగాణ రాజకీయాల్లో మరో ఆసక్తికర

3లో

2లో



నల్లపాటి బరిలో తోడికోడళ్ళు!

టిడిపి అభ్యర్థిగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు భార్య పద్మావతి

వైసిపి అభ్యర్థిగా సోదరుడు సన్యాసి పాత్రుడు భార్య అనిత

పోటీ రసవత్తరం

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: ఏపీలో మున్సిపల్ ఎన్నికల్లో చిత్ర విచిత్రాలు చోటు చేసుకుంటున్నాయి.



మందుబాబులకు షాక్!



సమీక్షించిన ప్రభుత్వం.. రాష్ట్రంలో ప్రస్తుతం 352 విదేశీ మద్యం బ్రాండ్లు విక్రయిస్తున్నారు. వీటి ధరలపై ప్రభుత్వం సమీక్షించింది. టెండర్ కమిటీ సమర్పించిన నివేదిక, సిఫారసులను పరిశీలించిన అనంతరం ధరల సవరణకు ఆమోదం తెలిపింది. దీంతో ఆయా బ్రాండ్లను బట్టి మద్యం కొనుగోలు చేసే వినియోగదారులపై అదనపు భారం పడనుంది. అన్ని బ్రాండ్లకు ఒకే విధంగా ధరలు పెంచకుండా.. బ్రాండ్ ను బట్టి ధరలను సవరించారు. ఫుల్ బాటిల్ పై కనిష్టంగా 30 రూపాయల నుంచి గరిష్టంగా 100 రూపాయల వరకు పెంచినట్లు తాజా ధరలు సూచిస్తున్నాయి. సగటున ఆరు శాతం వరకు ధరలు పెరగడంతో విదేశీ మద్యం కొనుగోలుదారులపై అధిక భారం పడనుంది.

ఈనెల 12 నుంచి వర్తింపు..

విదేశీ మద్యానికి సంబంధించి స్కాచ్, సింగిల్ మాల్ట్ విస్కీలు, ప్రీమియం వడ్కా, జిన్, వైన్ వంటి దిగుమతి బ్రాండ్ల ధరలు భారీగా పెరిగాయి. డిపోల నుంచి అక్టోబర్ 12 నుంచి సరఫరా అయ్యే ప్రతి స్టాక్ పై సవరించిన ఎమ్మార్పీ స్టిక్కర్లను కచ్చితంగా వేయాలని.. రిటైలర్లు కూడా నూతన ధరల జాబితా ఆధారంగానే విక్రయాలు జరపాలని డిపో మేనేజర్లకు, వైన్స్, బార్ యాజమాన్యాలకు టీజీబీసీఎల్ ఆదేశాలు జారీ చేసింది. వినియోగదారులు కొనుగోలు చేసే ముందు బాటిల్ పై ముద్రించిన నూతన ఎమ్మార్పీ ధరలు పరిశీలించాలని అధికారులు సూచిస్తున్నారు.

డిండి ప్రాజెక్టుపై డీకే అరుణ ఫైర్..

రాకెట్ టెక్నాలజీని పోలిన ఫీచర్లతో దీనిని తీర్చిదిద్దడం ప్రపంచవ్యాప్తంగా ఆకర్షిస్తోంది. ఈ కారు అసలు ప్రత్యేకత ఫ్లయింగ్, త్రస్టర్ సామర్థ్యమే. రాకెట్ సైన్స్ టెక్నాలజీని ఆటోమొబైల్ రంగానికి అనుసంధానిస్తూ.. దీనిలో అంతర్గతంగా స్పేస్ ఎక్స్ కోల్డ్ గ్యాస్ థ్రస్టర్లను అమర్చారు. ఆవిష్కరణ వేడుకలో భాగంగా ఈ కారు ర్యాంపు పైనుంచి గాల్లోకి లేచి స్వల్పంగా ఎగరడం, విన్సెంట్లు చేయడం అందర్నీ విస్మయ పరుస్తోంది. కేవలం గాలిలో తేలడమే కాకుండా.. క్షణాల వ్యవధిలో వేగాన్ని పుంజుకునే అద్భుతమైన పనితీరు దీని సొంతం.

వేగం అందుకో గలదు..

కేవలం సాంకేతిక పనితీరు పరంగా చూస్తే.. ఈ ఎలక్ట్రిక్ సూపర్ కార్ కేవలం ఒక సెక్షన్ వ్యవధిలోనే 60 ఎంపీహెచ్ వేగాన్ని అందుకో గలదు. అసాధారణ యాక్సెలరేషన్ చూపుతుంది. టెస్లా సైబర్ ట్రక్ డిజైన్ స్ఫూర్తితో రూపొందించిన ఈ సరికొత్త టూ సీటర్ స్పోర్ట్స్ కార్ భవిష్యత్తు రవాణా రంగ రూపురేఖలను పూర్తిగా మార్చేయగలదు అనే అంచనాలు ఉన్నాయి. రోడ్డుపై ప్రయాణించడంతోపాటు అత్యవసర సమయంలో ప్రత్యేక విన్యాసాల కోసం థ్రస్టర్ల సాయంతో గాల్లోకి లేచేలా దీన్ని డిజైన్ చేయడం ఆటోమొబైల్ చరిత్రలోనే ఒక మైలురాయి. ఈ అద్భుత కారు మార్కెట్లోకి ఎప్పుడు వస్తుందనే దానిపై ఇంకా స్పష్టత లేదు. టెస్లా దీని కమర్షియల్ ఉత్పత్తిని ప్రారంభించడానికి మరో మూడు నాలుగు వేల సమయం పట్టే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ధరతోపాటు వాణిజ్యపరమైన విడుదల తేదీలు అధికారికంగా వెల్లడి కావాల్సి ఉంది. అయితే టెస్లా ప్రదర్శించిన ఈ ఎగిరే కారు కాన్సెప్ట్ ప్రపంచవ్యాప్తంగా మాత్రం విపరీతంగా హాట్ టాపిక్ అవుతోంది.

సెక్షన్ 22 ఏ ప్లాట్ లకు మోక్షం!



వేలాదిమంది ఆస్తుల యజమానులు ఆశగా ఎదురుచూస్తూ వచ్చారు. అటువంటి వారికి ప్రభుత్వం ఊరట కల్పించింది. చట్టబద్ధమైన ప్లాట్లు ఉన్నప్పటికీ.. సాంకేతిక, రికార్డు లోపాల వల్ల క్రయవిక్రయాలు జరగక సామాన్యులు ఇబ్బంది పడేవారు. వారి కష్టాలను తొలగించేందుకు రెవెన్యూ శాఖ తాజాగా రంగంలోకి దిగింది. ఈ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపే దిశగా రిజిస్ట్రేషన్ శాఖ ప్రత్యేకంగా ఒక సరికొత్త సాఫ్ట్వేర్ మాడ్యూల్ సిద్ధం చేస్తోంది.

గత ప్రభుత్వ హయాంలో..

గత ప్రభుత్వ హయాంలో చాలా రకాల భూ వివాదాలు నడిచాయి. వివాదాస్పద స్థలాలు లేదా ఇనాం భూములు ముసుగులో చాలావరకు చట్టబద్ధమైన లేఅవుట్లు కూడా సెక్షన్ 22ఏ జాబితాలో చేరిపోయాయి. దీనివల్ల పక్కా ప్లాట్లు కొనుగోలు చేసిన మధ్యతరగతి ప్రజలు, చిన్న రియాల్టర్లు తమ ఆస్తులను అమ్ముకోలేక.. బ్యాంకుల నుంచి గృహ రుణాలు పొందలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అధికారుల చుట్టూ తిరిగినా పరిష్కారం దొరకని ఈ దీర్ఘకాలిక సమస్యను గుర్తించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. అర్హత ఉన్న ఆస్తులను ఆ నిషేధిత జాబితా నుంచి తొలగించడానికి విధి విధానాలు రూపొందించింది.

సరికొత్తగా సాఫ్ట్వేర్ మాడ్యూల్..

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఒక అత్యాధునిక సాఫ్ట్వేర్ మాడ్యూల్ ను అభివృద్ధి చేస్తోంది. దీని ద్వారా ఎంపిక చేసిన ఆస్తులకు సంబంధించిన అసలు డాక్యుమెంట్లు, ఆమోదించిన లేఅవుట్ పత్రాలు, రెవెన్యూ రికార్డులను ఈ కొత్త పోర్టల్ లో డిజిటలైజ్ చేసి పరిశీలిస్తారు. అన్ని అర్హతలు సక్రమంగా ఉన్నట్లు తేలితే.. ఆటోమేటిక్గా ఆ ప్లాట్ లను 22ఏ నిషిద్ధ జాబితా నుంచి తొలగించేలా ఈ సాఫ్ట్వేర్ను డిజైన్ చేశారు. దీనివల్ల అవినీతికి ఆస్కారం లేకుండా, మానవ ప్రమేయం లేకుండా పారదర్శకంగా క్లియరెన్స్ లభిస్తుంది. ఈ ప్రత్యేక సాఫ్ట్వేర్ అందుబాటులోకి వస్తే రాష్ట్రవ్యాప్తంగా చిక్కుల్లో ఉన్న వేల ఎకరాల ఆస్తుల క్రయవిక్రయాలకు మార్గం సుగమం కానుంది.

ఎల్బీనగర్ టు హయత్ నగర్!

(మొదటి పేజీ తరువాయి)

క్రైమ్ మిర్రర్, హైదరాబాద్: భాగ్యనగరంలో ట్రాఫిక్ కష్టాలు అంతా ఇంతా కాదు. రోజురోజుకు పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదు. అయితే ఇప్పుడు ఈ ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా.. మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు లైన్ క్లియర్ అయింది. జాతీయ రహదారి 65 పై అత్యంత రద్దీగా ఉండే ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు 7.1 కిలోమీటర్ల మేర అత్యాధునిక డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం ఆమోదముద్ర వేసింది. కేంద్ర ఉపరితల రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ అధికారికంగా ఆమోదం తెలిపింది. ఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరితో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి జరిపిన ఉన్నత స్థాయి భేటీలో ఈ ప్రాజెక్టు పై సమగ్ర చర్చలు నడిచాయి. కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ అనుమతితో హైదరాబాద్ తూర్పు ముఖ ద్వారమైన విజయవాడ హైవేపై దశాబ్దాలుగా నెలకొన్న ట్రాఫిక్ సమస్యలకు తెరపడనుంది..

సరికొత్త డిజైన్తో..



ఇదో మల్టీ లెవెల్ ఇంటిగ్రేటెడ్ డిజైన్తో రూపొందించే ప్రాజెక్ట్. ప్రస్తుత ప్రతిపాదనల ప్రకారం.. భూమి మీద సాధారణ సర్వీస్ రోడ్లు కొనసాగుతుండగా.. మొదటి అంతస్తు వాహన రాకపోకల కోసం మూడు లైన్ల ఎలివేటెడ్ ఫ్లైఓవర్ను నిర్మిస్తారు. దీనిపై ఉండే రెండో అంతస్తులు హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్ విస్తరణ మార్గం వెళ్లేలా ప్రణాళిక రూపొందించారు. రోడ్డు రవాణా, మెట్రో నెట్వర్క్ రెండింటిని ఒకే స్తంభాల వరుసపై అనుసంధానించడం వల్ల భూ సేకరణ భారం భారీగా తగ్గనుంది.. సిగ్నల్ రహితంగా వేగవంతమైన ప్రయాణం సాధ్యం కానుంది.

లక్షలాదిమందికి ఊరట..

ఈ డబుల్ డెక్కర్ కారిడార్ అందుబాటులోకి వస్తే హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిపై ప్రయాణించే లక్షలాదిమందికి ఊరట లభించనుంది. ప్రస్తుతం ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ మధ్య ఉన్న చింతలకుంట, పనామా, సుష్మ, వనస్థలిపురం, ఆటోనగర్ వంటి ప్రధాన జంక్షన్ లలో గంటల తరబడి ట్రాఫిక్ జాములు ఏర్పడుతున్నాయి. 7.1 కిలోమీటర్ల ఈ మార్గాన్ని దాటేందుకు అరగంట నుంచి 45 నిమిషాల సమయం పడుతుంది. ఎలివేటెడ్ కాళీ డాట్ నిర్మాణం పూర్తయితే సిటీ నుంచి విజయవాడ, సూర్యాపేట వైపు వెళ్లే దూరప్రాంత వాహనాలు నేరుగా హయత్ నగర్ మీదుగా ఓ ఆర్ ఆర్ ను చేరుకోవచ్చు. దీనివల్ల ఎల్బీనగర్ చుట్టుపక్కల విస్తరించిన 60కి పైగా కాలనీలా స్థానిక ప్రజలకు ట్రాఫిక్ రద్దీ తగ్గి సురక్షిత ప్రయాణం దక్కనుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి భాగస్వామ్యంతో శరవేగంగా డిపిఆర్ సిద్ధం చేసి.. త్వరలోనే టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి పనులు ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

పుంగనూరు నామినేషన్ల ప్రక్రియలో తీవ్ర ఉద్రిక్తత

వైసీపీ వర్సెస్ టీడీపీ

గేట్లు, బారికేడ్లను ఢీకొట్టి లోపలికి ప్రవేశించిన వాహనాలు

అతివేగంగా వచ్చిన వాహనం ఢీకొని పలువురికి గాయాలు

చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలన్న అన్నమయ్య జిల్లా ఎస్పీ

పుంగనూరులో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతల మధ్య ప్రారంభమైంది. వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తన అనుచరులతో కలిసి నామినేషన్ కేంద్రానికి రావడం ఘర్షణకు దారితీయడం తెలిసిందే. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి వైసీపీ శ్రేణులు వ్యవహరించాయని, ఈ క్రమంలో జరిగిన ఘర్షణలో పలువురు గాయపడ్డారని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ తెలిపారు. దీనిపై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. జరిగిన ఘటనను వివరించారు.

తెలంగాణ ప్రజలకు గుడ్ న్యూస్!

పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి రెవెన్యూ శాఖ అధికారికంగా పచ్చ జెండా ఊపింది. ముఖ్యంగా 500 చదరపు గజాలు లేదా అంతకంటే తక్కువ విస్తీర్ణంలో ఉన్న హౌసింగ్ సైట్ల క్రమబద్ధీకరణ ప్రక్రియను నెల రోజుల్లో గా పూర్తి చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇది నిజంగా ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు కట్టుకున్న వారికి సువర్ణ అవకాశమే.

అనేక రకాల ఆరోపణలు..

గత ప్రభుత్వ హయాంలో జీవో 59 అమలు ప్రక్రియలో భారీ అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలు చోటు చేసుకున్నాయనే విమర్శలు వ్యక్తమయ్యాయి. ఖాళీ స్థలాలను, భారీ భూభాగాలను నిబంధనలకు విరుద్ధంగా క్రమబద్ధీకరించడానికి ప్రయత్నాలు జరగడంతో.. అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరిగిందని రెవెన్యూ శాఖ గుర్తించింది. ఈ తరుణంలో లెస్కులన్నింటినీ సరిదిద్దిన ప్రస్తుత ప్రభుత్వం... అర్హులైన పేద, మధ్యతరగతి ప్రజలకు హక్కులు కల్పించడమే లక్ష్యంగా కొత్త మార్గదర్శకాలు విడుదల చేసే ప్రక్రియను వేగవంతం చేసింది. ఈ నిర్ణయంతో నగరాలతో పాటు పట్టణాల్లో ఏళ్ల తరబడి తమ సొంత ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు, పట్టాల కోసం ఎదురుచూస్తున్న వేలాది కుటుంబాలకు గురవుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి కలగనుంది. దరఖాస్తుదారుని అర్హత, భూమికి సంబంధించిన అసలు రికార్డులు, ఖచ్చితమైన విస్తీర్ణం ఆధారంగానే అధికారులు నిర్ణయం తీసుకోనున్నారు. విచారణలో చిన్న పొరపాటుకు కూడా తావు లేకుండా.. ఏ ఒక్క అర్హుడికి అన్యాయం జరగకుండా పారదర్శకంగా కన్వేయన్స్ డీడ్లు జారీ చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అదే సమయంలో గతంలో జరిగిన అక్రమార్కుల ఆట కట్టించేందుకు రెవెన్యూ శాఖ కఠిన చర్యలు చేపట్టింది. కోర్టు వివాదాల్లో ఉన్న భూములు, అభ్యంతర కర స్థలాల విషయంలో న్యాయస్థానాల తుది తీర్పులకు లోబడే నిర్ణయాలు ఉంటాయని స్పష్టం చేసింది. ప్రజా పాలనలో రెవెన్యూ సేవలను సామాన్యులకు వేగంగా, అవినీతి రహితంగా అందించడమే ధ్యేయమని.. ఈ క్రమబద్ధీకరణ ద్వారా మధ్యతరగతి గృహ యజమానుల ఆస్తులకు చట్టబద్ధత చేకూరి క్రయవిక్రయాలు, బ్యాంకు రుణాలు పొందేందుకు మార్గం సుగమం కానుంది.

నర్సీపట్నం బరిలో తోడికోడళ్ళు!

(మొదటి పేజీ తరువాయి)



కూటమి ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మూడు పార్టీల మధ్య పదవుల పంపకం పూర్తయింది. జనసేనకు నాలుగు కార్పొరేషన్లతో పాటు 21 మున్సిపాలిటీలు ఖరారయ్యాయి. మరోవైపు బిజెపి కి సైతం రెండు కార్పొరేషన్లతో పాటు కొన్ని మున్సిపాలిటీలు కేటాయించారు. అభ్యర్థుల ప్రకటన తరువాయి అన్నట్టు ఉంది. మూడు పార్టీలు ఉమ్మడిగా అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. అయితే కొన్ని చోట్ల కుటుంబ సభ్యులు ప్రత్యర్థులుగా బరిలో దిగుతుండడం విశేషం. ముఖ్యంగా నర్సీపట్నం మున్సిపల్ బరిలో తోడికోడళ్ళు ఉండడం విశేషం.

ఇంకా మూడు రోజులే..

మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అయింది. ఈనెల 18 వరకు గడువు ఉంది. మూడు రోజుల సమయం ఉండడంతో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు సిద్ధపడుతున్నారు. వైసీపీ నుంచి 27 మంది అభ్యర్థుల ప్రకటన వచ్చింది. కూటమిసైతం రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి అభ్యర్థులను ప్రకటించనుంది. కొన్ని మున్సిపాలిటీల్లో పోరు ప్రతిష్టాత్మకంగా మారుతుంది. బంధువులే రాజకీయ ప్రత్యర్థులుగా తలపడుతున్నారు. నర్సీపట్నం మున్సిపల్ ఎన్నికల్లో ఆసక్తికరమైన సన్నివేశానికి తెరలేచింది. మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థులుగా తోడికోడళ్ళు పోటీ పడుతున్నారు.

పోటా పోటీగా నామినేషన్లు..

నర్సీపట్నం టిడిపి చైర్పర్సన్ అభ్యర్థిగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పద్మావతి పేరు ఖరారు అయింది. అదే సమయంలో వైసీపీ తరఫున చైర్పర్సన్ అభ్యర్థిగా అయ్యన్నపాత్రుడు సోదరుడు సన్యాసి పాత్రుడు సతీమణి చింతకాయల అనిత పేరు ఖరారు అయింది. పద్మావతి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. వైసిపి అభ్యర్థి అనిత ఆదివారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ప్రత్యక్ష ఎన్నికలు కావడంతో పోటీ రసవత్తరంగా మారింది. 2019 ఎన్నికలకు ముందు అయ్యన్నపాత్రుడిని విభేదించి వైసీపీలో చేరిపోయారు సన్యాసి పాత్రుడు. అప్పట్లో ఆయనకు మున్సిపల్ చైర్మన్ పదవి వరించింది. అయితే ఈసారి జగన్మోహన్ రెడ్డి వ్యూహాత్మకంగా స్పీకర్ కుటుంబం పై ఆయన సొంత సోదరుడితోనే పోటీ చేయిస్తున్నారు. మరి ఫలితం ఎలా ఉండబోతుందో చూడాలి.

గులాబీకి కొత్త అస్త్రం!

ఏడాదిన్నర దాటిన తర్వాత.. స్వయంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీయే దేశంలో ఓట్ల చౌర్యం జరుగుతుంది అంటూ రోడ్డు ఎక్కడం.. గులాబీ పార్టీకి పదునైన ఆయుధాన్ని అందించినట్లు అయింది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన అనూహ్య విజయంపై.. ఆది నుంచి గులాబీ పార్టీ శ్రేణుల్లో లోతైన అనుమానాలు ఉన్నాయి. ఇప్పుడు స్వయంగా కాంగ్రెస్ పార్టీ ఓటు చోరీ రాగాన్ని అందుకోవడంతో.. అది తమ పరాజయం ప్రజా తీర్పు కాదు అని... అది కూడా వ్యవస్థాగత లోపమేనని వాదించేందుకు కేసిఆర్ శిబిరం సిద్ధమవుతోంది. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఈ ఉద్యమం ద్వారా ఏదో సాధించవచ్చు కానీ.. తెలంగాణలో మాత్రం ఆ పార్టీకి పొలిటికల్ డామేజ్ కావడం ఖాయం.

రాజకీయ ఎదురుదాడి..

కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ విధానం గులాబీ పార్టీకి ఒక అస్త్రంగా మారుతోంది. తీవ్ర స్థాయిలో ఎదురుదాడికి సిద్ధమవుతోంది ఆ పార్టీ. దేశంలో ఈవీఎంల ద్వారా అక్రమాలు జరుగుతున్నాయి అన్నది కాంగ్రెస్ వాదన అయితే.. ముందుగా తెలంగాణలో ఆ పార్టీ సాధించిన 64 అసెంబ్లీ స్థానాలు, 8 లోక్సభ సీట్ల చట్టబద్ధతను ఎలా సమర్థించుకుంటారని గులాబీ పార్టీ శ్రేణులు నిలదీసేందుకు రంగం సిద్ధం



చేసుకుంటున్నాయి. అసెంబ్లీలో గెలిచినప్పుడు ఎన్నికల సంఘాన్ని, ఈవీఎంలను కీర్తించి.. ప్రజాస్వామ్యం గెలిచిందంటూ సంబరాలు చేసుకున్న కాంగ్రెస్.. ఇప్పుడు ఇతర రాష్ట్రాల్లో ఎదురు దెబ్బలు తగలగానే వ్యవస్థలపై బురద చల్లడం.. పచ్చి అవకాశవాదమని గులాబీ పార్టీ ఎండగట్టనుంది. ఈ సభ నిర్వహణ ద్వారా కాంగ్రెస్ పార్టీ తన గెలుపు పై తానే అనుమానం వ్యక్తం చేసింది. ఈ పాయింట్ తోనే గులాబీ పార్టీ ప్రజల్లోకి వెళ్లేందుకు ఒక సులువైన మార్గం దొరికింది.

రేవంత్ తో సహా ఎమ్మెల్యేల రాజీనామాకు..

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అస్త్రంతో గులాబీ పార్టీ రెచ్చిపోయే అవకాశం కనిపిస్తోంది. రాజీనామాలకు డిమాండ్ చేసే అవకాశం పుష్కలంగా కనిపిస్తోంది. ఎన్నికల ప్రక్రియ, ఈవీఎంలపై విశ్వాసం లేనప్పుడు.. అదే ప్రక్రియ ద్వారా సంక్రమించిన అధికారంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగడం రాజ్యాంగ విరుద్ధమని గులాబీ పార్టీ వాదిస్తోంది. నిజంగా కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే.. ఓటు చోరీ పై అంతగా బాధపడుతుంటే.. ముందుగా సీఎం రేవంత్ రెడ్డి తో సహా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు సామూహిక రాజీనామాలు చేసి ప్రభుత్వాన్ని రద్దు చేయాలనే డిమాండ్ వినిపించనుంది. అదే జరిగితే కాంగ్రెస్ పార్టీ గొంతులో పచ్చి వెలక్కాయల మారడం ఖాయం.

ఖైరతాబాద్ ఉపఎన్నికలో మా సత్తా చూపిస్తాం..

పరిణామానికి వేదిక కానుందా? ఈ ఎన్నికలో తమ పార్టీ తరఫున గట్టి అభ్యర్థిని రంగంలోకి దింపుతామని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. దసరా రోజున ఎమ్మెల్సీ అభ్యర్థిని కూడా వెల్లడిస్తామని తెలిపారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, రైతుల సమస్యలు, ఎన్నికల నిర్వహణపై పలు అంశాలను ప్రస్తావిస్తూ రాబోయే నెలల్లో ప్రజాక్షేత్రంలో పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఖైరతాబాద్‌పై ప్రత్యేక దృష్టి

ఖైరతాబాద్ అసెంబ్లీ ఉపఎన్నికలో తెలంగాణ రక్షణ సేన తప్పకుండా పోటీ చేస్తుందని కవిత వెల్లడించారు. ఈ ఎన్నిక కోసం బలమైన అభ్యర్థిని ఎంపిక చేసి బరిలోకి దింపుతామని తెలిపారు. అలాగే దసరా సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి పేరును ప్రకటించనున్నట్లు చెప్పారు. ఈ ప్రకటనతో రానున్న ఎన్నికల్లో తమ పార్టీ రాజకీయంగా చురుకైన పాత్ర పోషించేందుకు సిద్ధమవుతోందనే సంకేతాలిచ్చారు.

రైతుల సమస్యలపై ప్రభుత్వానికి ప్రశ్నలు

రాష్ట్రంలో రైతులు కరవు పరిస్థితులతో ఇబ్బందులు పడుతున్న సమయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనపై దృష్టి పెట్టకుండా రాజకీయ పర్యటనలకు ప్రాధాన్యం ఇస్తున్నారని కవిత విమర్శించారు. గోవా,



ఢిల్లీ పర్యటనల్లో ముఖ్యమంత్రి నిమగ్నమయ్యారని ఆరోపించారు. రైతులకు అవసరమైన సహాయం, సాగునీటి సదుపాయాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

ఏడు నుంచి ఎనిమిది నెలలు ప్రజల్లోనే..

ప్రభుత్వ నిర్ణయాలు, పనితీరుపై ప్రజలకు వివరించడంతో పాటు సమస్యలను క్షేత్రస్థాయిలో ప్రస్తావిస్తామని కవిత తెలిపారు. రాబోయే ఏడు నుంచి ఎనిమిది నెలల పాటు ప్రజల మధ్య ఉంటూ పోరాటాలు నిర్వహిస్తామని ప్రకటించారు. రైతులకు నవంబర్ చివరి వరకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా నిరంతరాయంగా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

మేడిగడ్డ పనులు పూర్తి చేయాలి

మేడిగడ్డ బ్యారేజీ పనులను తిరిగి ప్రారంభించి, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కవిత డిమాండ్ చేశారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని సూచించారు. రైతులకు ప్రయోజనం చేకూరేలా ప్రాజెక్టుల పనులు కొనసాగించాలని పేర్కొన్నారు.

బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు నిర్వహించాలి..!

ఎన్నికల నిర్వహణలో పారదర్శకతపై కవిత మరో కీలక డిమాండ్ చేశారు. ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్ల ద్వారా అన్ని ఎన్నికలు నిర్వహించాలని కోరారు. అలాగే ప్రభుత్వం నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన వివరాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంపై శ్వేతపత్రం విడుదల చేయకపోతే సమ్మిట్‌ను అడ్డుకుంటామని హెచ్చరించారు.



నస్తీపూర్, నవాబుపేటలో భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి ఉత్సవాలు

దుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 16: సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని నస్తీపూర్, నవాబుపేట గ్రామాల్లో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామాల్లోని ఉత్సవ కమిటీల ఆహ్వానం మేరకు హాజరైన ఆయన దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామాల్లో శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని జగన్మాతను ప్రార్థించారు. శరన్నవరాత్రి ఉత్సవాలతో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అమ్మవారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.

దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు దంపతుల..

ఆయన సతీమణి భువనేశ్వరి కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు, సారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం ఇంద్రకీలాద్రికి చేరుకున్న ముఖ్యమంత్రి దంపతులకు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, ఆలయ కార్యనిర్వహణాధికారి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ సంప్రదాయాల ప్రకారం వారిని అమ్మవారి సన్నిధికి తీసుకెళ్లారు. గర్భాలయంలో చంద్రబాబు, భువనేశ్వరి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.దసరా ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి పట్టువస్త్రాలు సమర్పించగా, భువనేశ్వరి అమ్మవారికి సారె అందజేశారు. రాష్ట్ర ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు లభించాలని, అందరూ సుఖసంతోషాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు.

పండితుల ఆశీర్వచనం

దర్శనం పూర్తయిన తర్వాత ఆలయ అర్చకులు, పండితులు ముఖ్యమంత్రి దంపతులకు వేదాశీర్వచనం అందించారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు, జ్ఞాపికను అందజేశారు. దసరా శరన్నవరాత్రుల సమయంలో ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం తరఫున



కనకదుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయతీగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



వైద్య సేవలకు ఆటంకం వద్దు!

జన్నారం పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో డాక్టర్ నరేందర్ రాథోడ్

మంచిర్యాల అక్టోబర్ 16(క్రైమ్ మిర్రర్): ప్రజలకు వైద్య సేవల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. గురువారం జన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, వైద్యాధికారి డాక్టర్ ఉమాశ్రీకి పలు సూచనలు చేశారు. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) సిబ్బంది ఆందోళనలో ఉన్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలు కొనసాగించాలని స్పష్టం చేశారు.ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని, స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా రోజూ ఒక్కో గదిని శుభ్రం చేయాలని సూచించారు. ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ సమన్వయంతో పనిచేయాలని, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను వందశాతం సాధించాలని ఆదేశించారు.డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీ సర్పంచులు, కార్యదర్శుల సహకారంతో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గిరిజన, మారుమూల గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లుకు సూచించారు.క్షయ వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించేందుకు మొబైల్ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించాలని, బాధితులకు సకాలంలో మందులు అందించాలని తెలిపారు. నిక్షయ్ పోషణ్ పథకం కింద పౌష్టికాహార సహాయం అందేలా అర్హుల వివరాలను సంబంధిత పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. గర్భిణులందరినీ నమోదు చేసి, నిర్ణీత సమయంలో టీకాలు వేయించాలని సూచించారు. వైద్య సిబ్బంది ఇంటింటి సందర్శనల సమయంలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో మందుల నిల్వలు, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఉమాశ్రీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ గ్రామంలో అంధకారం..

నాసిరకం వీధిలైట్లతో భయభ్రాంతుల్లో ప్రజలు

గత మూడు నెలలుగా వెలగని వీధిలైట్లు

సర్పంచ్ ముత్యాల అంజయ్య తీరుపై గ్రామస్తుడు నల్లబోతు చైతన్య ఆగ్రహం



క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:- యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని మహమ్మదాబాద్ గ్రామంలో కనీసం సౌకర్యాలు కరువయ్యాయని గ్రామ సర్పంచ్ ముత్యాల అంజయ్య నిర్లక్ష్యం వల్ల గ్రామస్తులు నల్లబోతు చైతన్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతం డిసెంబర్ నెల నుండి గ్రామంలో ఏర్పాటు చేసిన విధిలైట్లు నాసి రకంగా ఉండడం వల్ల అవి మూడు నెలల లోపే కాలిపోవడం జరిగిందని వాపోయారు, వీధిలైట్లు వెలగక రాత్రి సమయాల్లో రోడ్లమీద నడవాలంటే తీవ్ర భయందోలకు గురవుతున్నారని తెలిపారు. గ్రామ పౌరుడిని అడిగితే గ్రామపంచాయతీలో డబ్బులు లేవు అంటూ ఆయన కాలయాపన చేస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రికార్డుల్లో మాత్రం నాసిరకలైట్లకు ప్రభుత్వం నిబంధన ప్రకారం ఒక లైటుకు ఎంత ధరైతే నిర్వహించారో ఆ పూర్తి నిధులను పంచాయతీ ఎన్నికల నుండి కాజేస్తున్నారని ఆరోపిస్తున్నారు. గత సంవత్సరం నుండి ఇదే తంతు కొనసాగుతుండడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి మహమ్మదాబాద్ గ్రామంలో నాసిరకపు లైట్ల కొనుగోలుపై విచారణ జరిపించాలని వెంటనే కొత్త లైట్లను ఏర్పాటు చేసి గ్రామంలో వెలుగులు నింపాలని కోరుతున్నారు. లేనియెడల గ్రామస్తులతో కలిసి జిల్లా అధికారులకు కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు

రూ.55.55 లక్షలతో ధనలక్ష్మీదేవిగా వాసవి మాత అలంకరణ

అమ్మవారి కృపతో ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలి

గోలి శ్రీనివాసరెడ్డి, అమరవాది లక్ష్మీనారాయణ, ఉప్పల వెంకటేష్

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి మాతకు ప్రత్యేక పూజలు, అర్చనలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం అమ్మవారు ధనలక్ష్మీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. రూ.55,55,555 విలువైన ఆభరణాలు, అలంకరణతో అమ్మవారు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ట్రస్టు చైర్మన్ జూలూరు రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కల్మిచర్ల గోపాల్ ఆధ్వర్యంలో అతిథులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనందదాయకమన్నారు. కులమతాలకు అతీతంగా ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం సమాజంలో ఐకమత్యాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. భక్తితో అమ్మవారిని కొలిచే భక్తుల కోరికలను నెరవేర్చి, దుర్గామాత అందరినీ చల్లగా చూడాలని ప్రార్థించారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అతిథులను ఘనంగా సన్మానించి అమ్మవారి చిత్రపటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు ఆగిర్ వెంకటేష్, కొండూరు గోవర్ధన్, మేడిశెట్టి సురేష్, జూలూరు సత్యనారాయణ, ఉప్పు అంజనేయులు, శివాలయం శ్రీనివాస్, భావండ్ల మధు, సూర్య ప్రకాశరావుతో పాటు పట్టణ, మండల ఆర్యవైశ్య ప్రముఖులు, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన లక్ష్మీ నర్సింహ రెడ్డి



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్): దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని బీఆర్ఎస్ రాష్ట్ర మీడియా ప్యానలిస్టు, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ రెడ్డి ఆకాంక్షించారు. కడ్తాల్ మండల కేంద్రంలో దుర్గామాత మిత్రమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గమ్మ సన్నిధిని ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లోకకల్యాణం, రాష్ట్ర సుభిక్షం, ప్రజల సంక్షేమం కోసం అమ్మవారిని ప్రార్థించారు. విస్తారంగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని కోరుకున్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం భక్తులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కరుణాకర్, హనుమాన్ యూత్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, కంటేకార్ తిరుమలేష్, జగత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మాధారం మహేష్, సాయి ప్రభు, యాదగిరి, శ్యామ్ సుందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణం
4 శనివారం
17-10-2026



శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు.

సస్పెక్ట్,రౌడీ షీటర్ల వివరాల సేకరణ

అనుమానితులపై పోలీసుల ప్రత్యేక నిఘా: ఇన్స్పెక్టర్ బి శ్రీనివాస్

కేశంపేట,(క్రైమ్ మిర్రర్): చట్టాన్ని అతిక్రమించినా నేరాలకు పాల్పడినా శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా ఉపేక్షించేది లేదని ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ పరిధిలోని సస్పెక్ట్ షీట్లు,రౌడీ షీట్లు ఉన్న వ్యక్తుల వివరాలను పోలీసులు సమీక్షించారు. వారి ప్రస్తుత మొబైల్ నంబర్లు, నివాస చిరునామాలు, ప్రస్తుతం చేస్తున్న కార్యకలాపాలను పై ఆరాతీసి,సంబంధిత వ్యక్తులను పోలీస్ స్టేషన్కు పిలిపించి వారి ప్రస్తుత స్థితిగతులను పరిశీలించి,ఎలాంటి నేర కార్యకలాపాలకు పాల్పడవద్దని తీవ్రంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా వ్యవహరించినా,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.మండలంలో శాంతిభద్రతలను కాపాడేందుకు అనుమానిత వ్యక్తుల కదలికలను, కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతామన్నారు.చట్టాన్ని ఉల్లంఘించే వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. నేర చరిత్ర ఉన్న వ్యక్తులకు ఎస్సై పరమేశ్వర్,పోలీస్ సిబ్బంది పలు సూచనలు చేశారు.

యువత స్వయం ఉపాధితో ముందడుగు వేయాలి

సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి




పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 16: యువత స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లిలో అర్షద్ ఏర్పాటు చేసిన రాయల్ ఈవీ వెహికల్స్ షోరూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొని షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించే అవకాశం ఉంటుందని తెలిపారు. కొత్త వ్యాపారాలు ప్రారంభించే యువతను ప్రోత్సహించాలని, వారు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూ విజయపథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కళ్లెం నవజీవన్ రెడ్డి



ఎల్బీనగర్ అక్టోబర్ 16(క్రైమ్ మిర్రర్) దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హయత్ నగర్‌లోని శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నవజీవన్ రెడ్డి తల్లిగారు కళ్లెం కళావతి, సతీమణి కళ్లెం నవీన, తనయులు వార్షిక్ రెడ్డి, శుశాంత్ రెడ్డి, బీజేపీ నాయకులు, ఆలయ నిర్వాహకులు,భక్తులు పాల్గొన్నారు.



ఖాజాగూడ 27/1పై కలెక్టర్ కొరడా

రుళిపిస్తారా...?

రికార్డుల ? మిస్టరీకి తెరపడేదెప్పుడు..?

ప్రభుత్వ భూమి వ్యవహారంలో అధికారుల తదుపరి అడుగుపై ఉత్కంఠ..!

పర్మిషన్లు ఎవరిచ్చారు..?

హక్కుల ఆధారాలేంటి..?

సమగ్ర విచారణతోనే అసలు నిజం వెలుగులోకి..

క్రైమ్ మిర్రర్, తెలంగాణ స్టేట్ బ్యూరో

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడ గ్రామంలోని సర్వే నంబర్ 27/1 వ్యవహారంపై సందేహాలు ఇంకా తొలగడం లేదు. భూమి హక్కులు, నిర్మాణ అనుమతులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, కోర్టు ఉత్తర్వులపై స్పష్టత రావాల్సి ఉండగా.. సంబంధిత శాఖలు సమన్వయంతో సమగ్ర విచారణ చేపట్టాలనే డిమాండ్ వినిపిస్తోంది.

GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT
Office of the Deputy Collector& Tahsildar, Serilingampally Mandal.
RTI/C/03/2026/ Dt : 08.2026.
ENDORSEMENT
Sub:- RTI -Ranga Reddy District – RTI Petition filed by Sri Perabonia Anjaneyulu R/o Hyd -Certain information sought for – Reg.
Ref:-1. A/o Sri Perabonia Anjaneyulu R/o Hyd.
Through the reference cited, wherein the RTI petitioner Sri Perabonia Anjaneyulu R/o Hyd has requested to furnish the following information:
Information Sought / Reply
1.Survey No. 27/1(మొత్తం విస్తీర్ణం ఎంత)
6. Survey No. 27/1 , భూమి ప్రభుత్వ భూమి,పారంకేటు భూమి,Assigned land, Ceiling land, Wakf Land లేదా Private Patta Land ఆనే విషయంపై ఆధారాల వివరాలు అందించండి
A copy of pahani for the year 1974-75 in respect of Sy.No.27/1 of Khajaguda Village is hereby furnished.
2. Survey No. 27/1 యొక్క Settlwar ప్రకారి అందించండి?
5. Survey No. 27/1 (యొక్క) Wasool రూపాలు ప్రకారి అందించండి?
7. Survey No. 27/1 ని Sketch, Tippan Village Map ప్రతులను అందించండి.
A copy of your RTI application is hereby transferred to the Assistant Director, Survey and land records, Rangareddy District U/s 6(3) of RTI Act, 2005 on point of jurisdiction for taking necessary action as per rule admissible under RTI Act, 2005.
10. Survey No. 27/1 కు సంబంధించి Boundaries (తూర్పు, దక్షిణం, పడమర, ఉత్తరం) ఎవరు నిర్ణయించారో అందించండి
Deputy Collector & Tahsildar Seri Lingampally Mandal Ranga Reddy District.

Village Pahani Details Report

S.No	Khata No	Pattadar Name	Father's / Husband's Name	Survey no / Sub-division no	Base Survey no	Land Type (Agriculture / Notional / Non-Agriculture)	Total Extent	Land Na
158	20000101	Government Lands	Government Lands	27/1	27	Agriculture	30.0800	G. Land / Governme Land / Governme

క్రైమ్ మిర్రర్ ప్రశ్నిస్తోంది..

ప్రభుత్వ భూమి అంశంపై వచ్చిన సమాచారం నేపథ్యంలో సంబంధిత శాఖలు ఇప్పటివరకు తీసుకున్న చర్యలేంటి..? నిర్మాణానికి ఆధారమైన పత్రాలు ఏమిటి..? సమగ్ర విచారణ ఎప్పుడు చేపడతారు..? ఈ ప్రశ్నలకు అధికారులు స్పష్టమైన సమాధానాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఆరోపణలు నిజమో కాదో తేల్చాల్సింది విచారణే. రికార్డుల ఆధారంగా వాస్తవాలను వెల్లడించి, చట్టప్రకారం చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యత. ఖాజాగూడ 27/1 వ్యవహారంపై అధికారిక స్పందన, తదుపరి చర్యల కోసం క్రైమ్ మిర్రర్ పరిశీలన కొనసాగుతుంది.

ప్రభుత్వ భూమి అంశంపై తేల్చేదెవరు..?

RTI ద్వారా అందిన సమాచారంలో ఈ భూమికి సంబంధించి ప్రభుత్వ భూమి, నిర్మాణ అనుమతుల అంశాలు ప్రస్తావనకు వచ్చిన నేపథ్యంలో.. సంబంధిత రికార్డులన్నింటినీ మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. రెవెన్యూ శాఖ నమోదు చేసిన వివరాలు, రిజిస్ట్రేషన్ శాఖలోని పత్రాలు, మున్సిపల్ విభాగంలో ఉన్న నిర్మాణ అనుమతుల రికార్డులు పరస్పరం సరిపోతున్నాయా లేదా అన్నది అధికారికంగా వెల్లడించాలి.

ఒక్కసైట్ విజిట్‌తోనైనా స్పష్టత వస్తుందా..?

స్థలాన్ని సంబంధిత అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి, నిర్మాణానికి సంబంధించిన పత్రాలను తనిఖీ చేస్తే అనేక ప్రశ్నలకు సమాధానాలు లభించే అవకాశం ఉంది. నిర్మాణానికి అనుమతి మంజూరై ఉంటే ఆ వివరాలు, ఆమోదిత ప్లాన్‌ను వెల్లడించాలి. అనుమతులు లేకుండా నిర్మాణం జరిగినట్లు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి. అయితే, ఇప్పటివరకు ఏయే తనిఖీలు జరిగాయి.. ఎలాంటి నివేదికలు సిద్ధమయ్యాయి.. అన్నది కూడా ప్రజలకు తెలియాల్సి ఉంది.

కలెక్టర్ జోక్యంతోనైనా నిజాలు బయటపడేనా..?

ఈ వ్యవహారంలో రెవెన్యూ, రిజిస్ట్రేషన్, మున్సిపల్ శాఖల రికార్డులను సమన్వయంతో పరిశీలించి, అవసరమైతే ఉన్నతస్థాయి విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. భూమిపై హక్కులు ఎవరివి..? నిర్మాణానికి చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయా..? పత్రాల్లో ఏవైనా వ్యత్యాసాలు ఉన్నాయా..? అనే అంశాలపై ఆధారాలతో కూడిన నివేదిక వెలువడితేనే వివాదానికి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

బతుకమ్మ వేడుకలకు ముస్తాబవుతున్న

మహబూబ్ సాగర్ చెరువు కట్ట

ఏర్పాట్లను పరిశీలించిన జగ్గారెడ్డి, తోపాజీ అనంత్ కిషన్

రేజింతల్‌లో నూతన బతుకమ్మ ఘాట్‌ను ప్రారంభించిన నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 16: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలకు సంగారెడ్డి పట్టణంలోని మహబూబ్ సాగర్ చెరువు కట్ట ముస్తాబవుతోంది. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకల కోసం చేపడుతున్న ఏర్పాట్లను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్ పరిశీలించారు. చెరువు కట్ట పొడవునా చేపడుతున్న విద్యుద్దీపాలంకరణ, బారికేడ్ల ఏర్పాటు పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. బతుకమ్మ ఘాట్లను సందర్శించి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈసారి బతుకమ్మల నిమజ్జనం కోసం 2 ఘాట్లను సిద్ధం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఘాట్ల వద్ద మెట్లకు రంగులు వేయడంతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. గతంలో జరిగిన వినాయక నిమజ్జనానికి సంబంధించిన అవశేషాలను పూర్తిగా తొలగించినట్లు మున్సిపల్ సిబ్బంది వెల్లడించారు. ఈ ఏడాది వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా 32 అడుగుల భారీ బతుకమ్మను ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దీని తయారీకి 16 టన్నుల స్టీల్, అలంకరణకు 8 టన్నుల పూలను వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. వేడుకల నిర్వహణ కోసం 5 డీజే పాయింట్లు, ఘాట్ల వద్ద 5 లైటింగ్ టవర్లతో పాటు మొత్తం 18 లైటింగ్ టవర్లను ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా 32 అడుగుల స్క్రీన్, లేజర్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు చెరువు కట్ట చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్, మహేష్ ముదిరాజ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

రేజింతల్‌లో బతుకమ్మ ఘాట్ ప్రారంభం

సదాశివపేట మండలం రేజింతల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన బతుకమ్మ ఘాట్‌ను గురువారం నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. గ్రామంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించేందుకు ఘాట్ అందుబాటులోకి రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధన్న, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్ గడీల ఆశిరెడ్డి, నందికంది సర్పంచ్ విజయ్ భాస్కర్ రెడ్డి, ఇక్రిశాట్ సర్పంచ్ అనితా శ్రీనివాస్, మండల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



ఆటపాటలతో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

ఉత్సాహంగా పాల్గొన్న మాజీ విప్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి

క్రైమ్ మిర్రర్,రాజాపేట:- తెలంగాణ సాంస్కృతిక ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలు ఆలేరు నియోజకవర్గ రాజాపేట మండలం రఘునాథపురంలో గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మహిళలు మరియు యువతులతో కలిసి వారు ఉత్సాహంగా బతుకమ్మ పాటలతో బతుకమ్మలను పేర్చి ఆనంతరం మహిళలతో కలిసి ఆటపాటలతో బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను అందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆమె ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,పెద్ద సంఖ్యలో గ్రామ మహిళలు పాల్గొన్నారు.



సూర్యగిరి ఎల్లమ్మ ఆలయ విరాళాల గోల్ మాల్ పై

వార్త రాసినందుకు కక్ష!

క్రైమ్ మిర్రర్ జర్నలిస్ట్ పై అసత్య ప్రచారం

బోనాల విరాళాలు ఫోన్ పే ద్వారా పక్కదారి?

ప్రశ్నించిన జర్నలిస్టుపై కాంగ్రెస్ నేత రాజ్ కుమార్ దురుసు ప్రవర్తన..

జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని కించపరిస్తే సహించం --- జర్నలిస్టు సంఘాల హెచ్చరిక

జర్నలిస్టును వేధిస్తే ఊరుకోం --- నిజం రాసినందుకే కక్షసాధింపా?



మహేశ్వరం ప్రతినిధి, క్రైమ్ మిర్రర్: జర్నలిజం వృత్తిని నమ్ముకుని 17 ఏళ్లుగా నిజాయితీగా పనిచేస్తున్న ఓ జర్నలిస్టుపై రావిర్యాలలో వేధింపులు మొదలయ్యాయి. నిజాలను నిర్భయంగా రాసినందుకే అతని ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా అసత్య ప్రచారం చేస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి.రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, రావిర్యాల గ్రామానికి చెందిన పార్లకుర్ల వెంకటేష్ గత 2009 నుండి 2026 వరకు 17 సంవత్సరాలుగా వివిధ పత్రికల్లో, టీవీ ఛానెళ్లలో జర్నలిస్టుగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం క్రైమ్ మిర్రర్ దినపత్రికలో పనిచేస్తూ, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్నారు.

తెలంగాణ ఉద్యమంలో కూడా ఒక జర్నలిస్టుగా క్రియాశీలకంగా పాల్గొన్న వెంకటేష్ చేసిన పోరాటాన్ని గుర్తించి భాబు జగ్జీవన్ రావ్ భవన్ లో ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా ప్రశంసా పత్రం కూడా అందుకున్నారు. ఇప్పటివరకు తన 17 ఏళ్ల వృత్తిలో ఎవరినీ బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన దాఖలాలు లేవని ఆయన స్పష్టం చేస్తున్నారు.

అసలు వివాదం ఏంటి?

రావిర్యాలలోని ప్రసిద్ధ శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఆలయంలో బోనాల ఉత్సవాల సందర్భంగా భక్తులు వేసే విరాళాలు అమ్మవారి ఖాతాకు చేరకుండా, ఫోన్ పే ద్వారా పక్కదారి పడుతున్నాయనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై ఆలయ ఈఓను, చైర్మన్ ను ప్రశ్నించేందుకు వెంకటేష్ వెళ్లగా, అక్కడే ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన కోటగల్ల రాజ్ కుమార్, ఆలయ చైర్మన్ దురుసుగా ప్రవర్తించారని ఆరోపణ. అదే విషయాన్ని ప్రజలకు తెలిసేలా క్రైమ్ మిర్రర్ పత్రికలో వార్తను ప్రచురించారు. దీన్ని జీర్ణించుకోలేని రాజ్ కుమార్, సుమారు 218 మంది సభ్యులు ఉన్న "క్రైమ్ మిర్రర్ మహేశ్వరం" అనే వాట్సాప్ గ్రూప్ లో వెంకటేష్ పై హేళనగా మాట్లాడుతూ,'డబ్బులు డిమాండ్ చేశాడు, అసలు విలేకరే కాదు" అంటూ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మెసేజ్ పెట్టి మానసికంగా ఇబ్బందులకు గురిచేశారని బాధిత జర్నలిస్టు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై తోటి జర్నలిస్టులు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా జర్నలిస్టులపై అసత్య ఆరోపణలు చేస్తే జర్నలిస్టు సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నారు.ఆలయ విరాళాల వ్యవహారంలో నిజానిజాలను వెలికితీసి, భక్తుల సొమ్ముకు రక్షణ కల్పించాలని, జర్నలిస్టులపై అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా పాపిశెట్టి రాము

మాడుగుల వెంకటయ్య మృతికి సంతాపం

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు): ఆమనగల్లు మున్సిపాలిటీకి చెందిన మాడుగుల వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ప్రముఖ సంఘ సేవకులు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ పాపిశెట్టి రాము ఆయన కుటుంబాన్ని పరామర్శించి అండగా నిలిచారు. జంతుక కిరణ్ ద్వారా వెంకటయ్య మృతి విషయం తెలుసుకున్న పాపిశెట్టి రామన్న మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఆర్థిక సహాయం అందజేశారు. వెంకటయ్య మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనుష, శ్రీశైలం, యాదయ్య టీచర్, పాపిశెట్టి రామన్న మిత్రమండలి సభ్యుడు శ్రీను నాయక్ తదితరులు పాల్గొని మాడుగుల వెంకటయ్యకు నివాళులర్పించారు.



పేదల సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యం

వెల్జాల్‌లో ఇందిరమ్మ ఇంటి స్లాబ్ పనులు ప్రారంభించిన కమిటీ సభ్యులు



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి): ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నామని ఇందిరమ్మ కమిటీ సభ్యుడు బి. నర్సింలు అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో భాగంగా యాస చెన్నమ్మ, ఆమె భర్త రాములు ఇంటి స్లాబ్ పనులను ఇందిరమ్మ కమిటీ సభ్యులు పొద్దుటూరి అశోక్ బాబు, బి. నర్సింలు, హీనా ఆరిఫ్ పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా బి. నర్సింలు మాట్లాడుతూ.. నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కృషి చేస్తున్నామని తెలిపారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి చేకూర్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అజీజ్, నాయకులు వద్దె రాజు, లకు మల్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళిక అవసరం



పడకల్ గ్రామసభలో సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి): ఎల్ నినో ప్రభావంతో భవిష్యత్తులో తలెత్తే నీటి ఎద్దడి, వ్యవసాయ సమస్యలను ఎదుర్కొనేందుకు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పడకల్ గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి సూచించారు. ఎల్ నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, నీటి వనరులను పొదుపు గా వినియోగించుకోవాలని సూచించారు. గ్రామంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చేతిపంపులకు అవసరమైన మరమ్మతులు చేపట్టాలని, పైప్‌లైన్ లీకేజీలను వెంటనే అరికట్టాలని సర్పంచ్ సూచించారు. నీటి వృథాను నివారిస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ప్రోత్సహించాలని తెలిపారు.

నీటి సంరక్షణకు ప్రాధాన్యం...

ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ కుంటలు, ఇంకుడు గుంతలు, సామూహిక నీటి సంరక్షణ నిర్మాణాలను చేపట్టి వర్షపు నీటిని నిల్వ చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడకుండా గ్రామస్థాయిలో సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. విద్యుత్తును కూడా అవసరమైన మేరకే వినియోగిస్తూ పొదుపు పాటించాలని కోరారు.ఎల్ నినో ప్రభావం వ్యవసాయంపై చూపే ప్రతికూల పరిణామాలను దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలు, చిరుధాన్యాల సాగుపై దృష్టి సారించాలని సునీత ప్రభాకర్ రెడ్డి సూచించారు. పశువులకు భవిష్యత్తులో పశుగ్రాస కొరత తలెత్తకుండా ముందుగానే పశుగ్రాసాన్ని నిల్వ చేసుకోవాలని, పశువులకు నిరంతరం నీటి వసతి కల్పించాలని తెలిపారు.

ముందస్తు ప్రణాళికతోనే సమస్యలకు పరిష్కారం...


ఎల్ నినో వంటి వాతావరణ పరిస్థితుల వల్ల ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు ముందస్తు ప్రణాళిక, ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. గ్రామస్థులు, రైతులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ గ్రామసభలో వ్యవసాయ శాఖకు చెందిన రేణుక చౌదరి, గ్రామ ఉప సర్పంచ్ రాఘవేందర్ గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి రమాదేవి, వార్డు సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దేవీ నవరాత్రి ఉత్సవాలు

కర్కల్ పహాడ్ గ్రామంలో అమ్మవారిని దర్శించుకున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్): దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కడ్తాల్ మండలం కర్కల్ పహాడ్ గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. గ్రామంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో శుక్రవారం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో మొక్కులు సమర్పించారు. దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని పూజించడం ఎంతో విశిష్టమైనదని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరియడం, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం ఆనందదాయకమన్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాణావత్ తేజీరాం నాయక్, ఉప సర్పంచ్ మల్లేపల్లి రావిలా శేఖర్, నాయకులు జలాలుద్దీన్, విఘ్నేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 శనివారం 17-10-2026

కరెంట్ కోతలతో రైతులకు నష్టం.. పరిహారం చెల్లించాలి

పంట నష్టాలపై సర్వే నిర్వహించాలి
ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి



నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 16: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎండిపోతున్న పంటలను కాపాడి, నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆర్థికంగా ఆదుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. రైతులకు సక్రమంగా విద్యుత్ సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆమె విమర్శించారు. నెలల తరబడి కష్టపడి పంటల సాగు కోసం పెట్టుబడులు పెట్టిన రైతులు విద్యుత్ కోతల కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. పంట నష్టాలపై సమగ్ర సర్వే నిర్వహించి, బాధిత రైతులకు తగిన పరిహారం అందించాలని కోరారు. కాలిపోయిన మోటార్లు, దెబ్బతిన్న ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే మరమ్మతు చేయించి, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం భద్రాద్రి, యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టిందని గుర్తుచేశారు. ప్రస్తుతం విద్యుత్ కోతలు ఎందుకు ఏర్పడుతున్నాయో ప్రభుత్వం స్పష్టం చేయాలని, విద్యుత్ ఉత్పత్తి, బొగ్గు సరఫరాపై ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. తెలంగాణ విద్యుత్ వ్యవస్థకు కీలకమైన సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి, నిల్వలు, సరఫరాకు సంబంధించిన వివరాలను వెల్లడించాలని ఆమె కోరారు. సింగరేణిలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని, సంస్థ వాటాల విక్రయం లేదా ప్రైవేటీకరణకు సంబంధించిన ప్రతిపాదనలపై ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని అన్నారు. విద్యుత్ సమస్యకు పరిష్కారం చూపకుండా అధికారులపై చర్యలు తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉండదని, సమస్యకు మూలకారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం, పంటలను కాపాడడం, నష్టపోయిన రైతులకు పరిహారం అందించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించే వరకు బీఆర్ఎస్ పార్టీ వారి పక్షాన నిలబడి పోరాడుతుందని ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి తెలిపారు.



నీటి సమస్యను తీర్చడంలో విఫలమైన అధికారులు, పాలకులు : కొలను శంకర్ రెడ్డి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) జిహెచ్ఎంసి బడంగ్పేట్ సర్కిల్ పరిధిలోని వాటర్ బోర్డు అధికారులు, బడంగ్పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నిర్లక్ష్యంతో పలు డివిజన్లో తీవ్రమైన నీటి ఎద్దడి కొనసాగుతుందని దీంతో ప్రజలు డబ్బులు వెచ్చించి నీటిని కొనుగోలు చేస్తున్నారని దీనివలన ప్రజలపై తీవ్రమైన భారంతో పాటు ఇబ్బందులు కూడా పడుతున్నారని, గతంలో ఈ ప్రాంతంలో ఉన్న బోర్లను కూడా సీజ్ చేయడం జరిగిందని వెంటనే అధికారులు పాలకులు నీటి సమస్యలు తీరడానికి చర్యలు చేపట్టాలని, ఇప్పటికైనా ఈ ప్రాంతాల్లో నీటి ఎద్దడి నివారణకు గతంలో సీజ్ చేసిన బోర్లను ఓపెన్ చేయాలని, అంతేకాకుండా సర్కిల్ పరిధిలోని డివిజన్లో దోమల బెడద కూడా పెరిగిందని అందుకు పరిష్కార చర్యలు చేపట్టాలని, మంత్రాల చెరువులో నెలకొన్న గుర్రపు డేక్క తొలగించడానికి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టడంతో మంత్రాల చెరువులో గుర్రపు డెక్క తొలగించడం జరిగిందని, కానీ ఆ చెరువు ప్రాంతంలో ఫ్లెక్సీలతో ప్రచారం చేసుకుంటున్నారని, చెరువులో తొలగించిన గుర్రపు డెక్కను చెరువు పక్కనే వేయడం జరిగిందని వెంటనే గుర్రపుడెక్కను తొలగించాలని, ఈ సర్కిల్ పరిధిలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించిన యెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమవుతామని బిజెపి రాష్ట్ర కో-ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కొలను శంకర్ రెడ్డి తెలిపారు.

కార్యకర్తలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కిశోర్



నూతనకల్ క్రైమ్ మిర్రర్: మండల పరిధిలోని లింగంపల్లి ఎర్రపహాడు గ్రామంలోని బీఆర్ఎస్ కార్యకర్తలను మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ శుక్రవారం పరామర్శించారు.లింగంపెల్లి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు దేశపంగు మధు తండ్రి దేశపంగు గురవయ్య ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం ఎర్రపహాడ్ గ్రామంలో మాజీ ఎంపీటీసి గాద్దుల అవిలయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రి లో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించారు. ప్రస్తుత వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈనాటి కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మున్నా మల్లయ్య యాదవ్, బత్తుల సాయిల్ గౌడ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, సర్పంచులు మాదాసు చిన్న వెంకన్న,గాద్దుల లింగరాజు,కాస నరేందర్ యాదవ్, మహేశ్వరం మల్లికార్జున్, జటంగి సరిత కృష్ణ, సురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి,టిఆర్ఎస్ నాయకులు గాజుల తిరుమలరావు,బిక్కి బుచ్చయ్య గౌడ్, బత్తుల విజయ్ కుమార్, రేసు వెంకటేశ్వర్లు,కనకటి మహేష్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు గ్రామ సర్పంచ్ చంద్రభూపాల్

ముజాహిద్పూర్ గ్రామంలో శానిటరీ కాంప్లెక్స్ కు మార్కింగ్



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పిఎస్ ఆంజనేయులు గ్రామ సర్పంచ్ చంద్రభూపాల్ సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని ముజాహిద్పూర్ గ్రామంలో గ్రామ మహిళా సమాఖ్య నూతన భవనము నిర్మించడం జరిగింది. మహిళల అవసరాల నిమిత్తం శానిటరీ కాంప్లెక్స్ కి శుక్రవారం వివీజి రాంజీ అడిషనల్ డిఆర్ డిఓ సత్తయ్య మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ నాయక్ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు గ్రామ సర్పంచ్ చంద్రభూపాల్ నాయకుల ఆధ్వర్యంలో మార్కింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిఎం శ్రీనివాస్ రెడ్డి, ఏపీవో చంద్రశేఖర్, మల్లికార్జున యాదవ్ టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ అనంతయ్య, పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, పడగల్ల యాదయ్య,వార్డు సభ్యులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించం



అవమానకర వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి.. బహిరంగ క్షమాపణ చెప్పాలి

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: జర్నలిస్టులను కించపరిచేలా మాట్లాడితే సహించేది లేదని, తమ ఆత్మగౌరవ పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడతామని కల్వకుర్తి జర్నలిస్టులు హెచ్చరించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తున్న విలేకరులను అవమానించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.ఎండనకా, వాననకా క్షేత్రస్థాయిలో పనిచేస్తూ ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్న జర్నలిస్టుల పట్ల గౌరవం లేకుండా వ్యవహరించడం సరికాదని అన్నారు. వృత్తిని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులను అవమానించే వ్యక్తుల తీరును తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టుల గౌరవానికి భంగం కలిగించే చర్యలను ఉపేక్షించబోమని, అవసరమైతే సమష్టిగా నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. పత్రికా స్వేచ్ఛను గౌరవించాలని, విలేకరుల విధులకు ఆటంకం కలిగించేలా వ్యవహరించకూడదని హితవు పలికారు. ప్రజాప్రతినిధులు, నాయకులు బాధ్యతాయుతంగా మాట్లాడాలని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే హుందాగా వ్యక్తం చేయాలని సూచించారు.

ఎడ్మ సత్యం వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి...

జర్నలిస్టులను అవమానించేలా మాట్లాడిన మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. జర్నలిస్టులందరికీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కోరారు. లేనిపక్షంలో తదుపరి కార్యాచరణ ప్రకటించి, జర్నలిస్టులంతా ఐక్యంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. జర్నలిస్టుల ఆత్మగౌరవం, వృత్తి గౌరవం పరిరక్షణ కోసం సమష్టిగా నిలబడతామని స్పష్టం చేశారు.

కేటీఆర్‌ను కలిసిన శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్...

ఇటీవల జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్.....

తిరుమల శ్రీవారి ప్రతిమను అందజేసిన రవీందర్ యాదవ్...



క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను శేరిలింగంపల్లికి చెందిన ఉద్యమ నాయకుడు చిర్రా రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల జన్మదినం జరుపుకున్న చిర్రా రవీందర్ యాదవ్‌కు కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో భాగంగా చిర్రా రవీందర్ యాదవ్ తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ప్రతిమను కేటీఆర్‌కు బహూకరించారు. అనంతరం రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న తాజా రాజకీయ పరిణామాలతో పాటు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రస్తుత పరిస్థితులు, స్థానిక రాజకీయ అంశాలపై ఇరువురి మధ్య సుదీర్ఘంగా చర్చ జరిగింది. శేరిలింగంపల్లి ప్రాంతంలో రాజకీయంగా చోటుచేసుకుంటున్న పరిణామాలు, స్థానికంగా నెలకొన్న పరిస్థితులు, భవిష్యత్తు రాజకీయ అంశాలపై ఈ సందర్భంగా చర్చించినట్లు సమాచారం. జన్మదినం సందర్భంగా కేటీఆర్ శుభాకాంక్షలు తెలపడంతో చిర్రా రవీందర్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

అంగడిపేటలో చిన్నారులకు అక్షరాభ్యాసం

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ..

అమ్మవారి కృపతో విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును సాధించాలి ఉత్సవ నిర్వాహకులు అనంత చంద్రశేఖర్ గౌడ్..



చండూరు,క్రైమ్ మిర్రర్: చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేటలో శ్రీశ్రీశ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు జగజ్జనని అయిన చదువుల తల్లి సరస్వతి మాత అలంకారంలో అమ్మవారు భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. విద్యాదాయిని అయిన సరస్వతి దేవిని దర్శించుకోవడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం.. పుస్తకాల పంపిణీ

ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని కనకదుర్గ యూత్ అసోసియేషన్ మరియు ఉత్సవ కార్యనిర్వాహకులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో చిన్నారులకు వేద పండితుల సమక్షంలో అక్షరాభ్యాస మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అలాగే విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అనంత చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ.. "ఆ చల్లని తల్లి సరస్వతి మాత కృప వల్ల విద్యార్థులందరూ చదువులో రాణించి మంచి భవిష్యత్తును సాధించాలి, ఉన్నత శిఖరాలను అధిరోహించి మంచి స్థానాల్లో నిలదొక్కుకోవాలని ఆ అమ్మవారి యొక్క ఆశీస్సులు ఎల్లప్పుడూ విద్యార్థులపై ఉంటాయని ఆకాంక్షించారు..... ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం పూజానంతరం కుమార్చన కార్యక్రమం , సాయంత్రం 7గంటలకు అన్న ప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు కనకదుర్గ యూత్ అసోసియేషన్ శరన్నవరాత్రి ఉత్సవ కార్యనిర్వాహకులు అనంత చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో చండూర్ పరిసర ప్రాంతాల మహిళలు భక్తులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు..

బిఆర్ టియు కార్మిక ఐక్యత వర్ధిల్లాలి, కార్మికుల హక్కుల కోసం మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్న!!

బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి




కూకట్ పల్లి, అక్టోబర్ 16 (క్రైమ్ మిర్రర్): కార్మికుల ఐక్యతే మన బలం...కార్మికుల హక్కుల సాధనే మన లక్ష్యం కార్మికుల సంక్షేమ నిధుల దుర్వినియోగాన్ని నిరసిస్తూ, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఈరోజు ఉదయం 11 గంటలకు హైదరాబాద్ లోని చిక్కడపల్లి కార్మిక భవన్ ముందు జరిగే మహాధర్నాకు కార్మికులందరూ అధిక సంఖ్యలో తరలివచ్చిన కార్మిక నాయకులు..బి.ఆర్.టి.యు. రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు, నారాయణ మాజీ చైర్మన్, ప్రధాన కార్యదర్శి, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు రవి, తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల అధ్యక్షులు వేముల మారయ్య పిలుపు మేరకు, భవన నిర్మాణ కార్మిక విభాగం తరపున ఈ మహాధర్నాకు మా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాం.. అలాగే కార్మిక నాయకులు రవి మాట్లాడుతూ భవన నిర్మాణ ఇన్సూరెన్స్ ప్రైవేట్ పాలసీ చేస్తున్న కాంగ్రెస్ గవర్నమెంట్ పై ఇందులో ఇప్పటికే 150 కోట్లు దుర్వినియోగం జరిగినట్లు తెలుస్తుంది ఈ దుర్గం చేసిన లేబర్ అధికారుల పై చర్యలు తీసుకోవాలని ప్రైవేట్ పాలసీ కావద్దని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు రవి ఈరోజు జరిగిన లేబర్ ఆఫీస్ ధర్నా కార్యక్రమంలో తెలిపారు.కార్మికుల హక్కుల సాధన కోసం.. సంక్షేమ నిధుల పరిరక్షణ కోసం కార్మికులకు న్యాయం జరగడం కోసం... ప్రతి కార్మికుడి భవిష్యత్తు కోసం కార్మికులారా... మన హక్కుల కోసం మనమే పోరాడాలి మన ఐక్యతను చాటాలి మన గొంతును ప్రభుత్వానికి వినిపించాలి. కార్మికుల పక్షాన నిలబడి, అందరినీ ఐక్యం చేస్తూ మహాధర్నాకు పిలుపునిచ్చిన వేముల మారయ్య కి హృదయపూర్వక ధన్యవాదాలు జై తెలంగాణ జై కార్మిక ఐక్యత జై కార్మిక విభాగం బి.ఆర్.టి.యు.తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల సంఘం ధర్నాలో పాల్గొనడం జరిగింది..

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 17-10-2026
7

పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోగలరు..

బీజేపీ రాష్ట్ర కార్యదర్శి తూటుపల్లి రవికుమార్..

దేవరకొండ టౌన్ అక్టోబర్ 16 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి: దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్రోల్మెంట్ కన్వీనర్ నక్క వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ఎమ్మెల్సీ ఓటరు నమోదు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తూటుపల్లి రవికుమార్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేయకుండా, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులకు పీఆర్సీ అమలు, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన వంటి అంశాలపై ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో జాప్యం చేస్తోందని ఆరోపించారు.జాబ్ క్యాలెండర్ ప్రకటించినప్పటికీ ఉద్యోగ నియామకాల విషయంలో ఆశించిన పురోగతి లేదని, ఉద్యోగులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఉందని రవికుమార్ పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన




ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకొని, విద్యావంతుల సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించే ప్రతినిధిని ఎన్నుకునే ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు.ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై పట్టభద్రులకు అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా బీజేపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, బీజేపీ నల్గొండ జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ జల్ద భాస్కర్, దేవరకొండ పట్టణ అధ్యక్షులు వస్కుల సుధాకర్, రూరల్ మండల అధ్యక్షులు రాము నాయక్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్రం ఉదయ్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చండీశ్వర్ తదితరులు పాల్గొన్నారు. అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని తెలిపారు.

విదేశీ విద్యతో ఉజ్వల భవిష్యత్తుకు బాటలు!

విద్యార్థులు అంతర్జాతీయ అవకాశాలను అందిపుచ్చుకోవాలి

ట్రాన్స్‌పసిఫిక్ న్యూజిలాండ్ ఎడ్యుకేషన్ ఫెయిర్--2026లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్

ఎల్బీనగర్ అక్టోబర్ 16 (క్రైమ్ మిర్రర్) విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని, అందుబాటులో ఉన్న అంతర్జాతీయ విద్యావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ పేర్కొన్నారు.ట్రాన్స్‌పసిఫిక్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ ఆధ్వర్యంలో దిల్సుఖ్‌నగర్ లో శుక్రవారం నిర్వహించిన "ది బిగ్గెస్ట్ న్యూజిలాండ్ ఎడ్యుకేషన్ ఫెయిర్--2026" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనేటి పోటీ ప్రపంచంలో నాణ్యమైన విద్య, నైపుణ్యాభివృద్ధి యువత భవిష్యత్తుకు బలమైన పునాదులుగానిలుస్తాయని అన్నారు. విదేశీ విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు సరైన మార్గదర్శనం అందించడం, వివిధ దేశాల్లోని విశ్వవిద్యాలయాలు, కోర్సులు, ప్రవేశాల విధానాలపై అవగాహన



కల్పించడం అభినందనీయమని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. విద్యార్థులు తమ ఆసక్తి, సామర్థ్యం, భవిష్యత్తు లక్ష్యాలకు అనుగుణంగా కోర్సులను ఎంపిక చేసుకోవాలని సూచించారు.

విదేశీ విద్యపై సమగ్ర అవగాహన

ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్‌లో న్యూజిలాండ్‌తో పాటు ఆస్ట్రేలియా, అమెరికా, యూకే, యూరప్ తదితర దేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు వివిధ అంశాలపై మార్గదర్శనం అందించనున్నారు. యూనివర్సిటీల ఎంపిక,కోర్సుల వివరాలు, అడ్మిషన్లు, స్కాలర్‌షిప్‌లు, విద్యా రుణాలు, వీసా ప్రక్రియ, ఐఈఎల్టీఎస్ (IELTS), పీటీఈ (ఫ్రూజు) కోచింగ్ వంటి అంశాలపై సమాచారం అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు విదేశీ విద్యకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని తెలుసుకుని, సరైన ప్రణాళికతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా సూచించారు. ఇలాంటి విద్యా ప్రదర్శనలు విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఉపయోగకరంగా ఉంటాయని, ఉన్నత విద్యకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసుకునేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, కొత్తపేట మాజీ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్,రంగా నరసింహ గుప్త, బీజేపీ నాయకులు,కార్యకర్తలు, స్థానికులు, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



దుర్గామాత అమ్మవార్లను దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్

నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తూము శ్రావణ్ కుమార్

కూకట్ పల్లి, అక్టోబర్ 16 (క్రైమ్ మిర్రర్) : కూకట్ పల్లి నియోజకవర్గం, మూసా పేట సర్కిల్ పరిధిలోని దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూసాపేట్ డివిజన్ పరిధిలోని కబీర్ నగర్, వి. రామారావు నగర్, జనతా నగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి మండపాలను మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంతో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతుండగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, మాజీ ప్రధాన కార్యదర్శి తిరుపతి, నాగుల సత్యం, జోసెఫ్, ఇనుగంటి రాజు, నరేష్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో బతుకమ్మ వేడుకలలవ్ కవల పిల్లల సందడి



కూకట్‌పల్లి, అక్టోబర్ 16 (క్రైమ్ మిర్రర్): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు కూకట్‌పల్లి ప్రాంతంలో ఉత్సాహంగా సాగుతున్నాయి. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో మహిళలు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొంటూ సందడి చేస్తున్నారు. సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా కాలనీలు, వీధులు పండుగ శోభను సంతరించుకున్నాయి. మహిళలు ఒకచోట చేరి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడడంతో కూకట్‌పల్లి ప్రాంతమంతా పండుగ సందడి నెలకొంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే సంకల్పంతో బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటున్నారు.

దుర్గ మాత చల్లని చూపు ప్రజలందరికీ ఉండాలి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా గణేష్

కూకట్ పల్లి, అక్టోబర్ 16 (క్రైమ్ మిర్రర్) : శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మొగులమ్మ కాలనీలో నిర్వహించినటువంటి దుర్గామాత నవరాత్రుల్లో భాగంగా దుర్గామాతను కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారిని కొలిచే ప్రతి ఒక్కరికి అమ్మ అండగా ఉంటుందని, అదేవిధంగా మొగులమ్మ కాలనీలో దేవీ నవరాత్రు లో భరతనాట్యం, కూచిపూడి లాంటి సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి దేవి భక్తి చాటుకోవడం మంచి పరిణామం అని అన్నారు. ఈ




కార్యక్రమానికి నన్ను విశిష్ట అతిథిగా ఆహ్వానించినా దుర్గాదేవి కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవాని మాతలతో పాటు మహిళలు, యువకులు, కాలనీ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూలో ఎన్నిక

చిట్యాల క్రైమ్ మిర్రర్: నల్లగొండలోని జీఎం కన్వెన్షన్‌లో అక్టోబర్ 15, 16 తేదీల్లో నిర్వహించిన పీఆర్‌టీయూ టీఎస్ ఆరో రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో 2026--28 సంవత్సరాలకు రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా పేరి వెంకటరెడ్డి వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో చిట్యాల మండలానికి చెందిన తొమ్మిది మంది ఉపాధ్యాయులు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. వారిలో పనకంటి వెంకట్రావు, దంతూరి సైదులు గౌడ్, చిలకరాజు శ్రీనివాస్ , కందిమల్ల యశోదరా రెడ్డి , ఎన్నమల్ల నరసింహ, వల్లెం నాగరాజు, బండ విజయ్ కుమార్ , మిద్దెల శ్రీధర్, పెరుమాళ్ల వెంకటేశ్వర్లు , ఉన్నారు.మండలానికి చెందిన ఉపాధ్యాయులు రాష్ట్ర కార్యవర్గంలో కీలక బాధ్యతలు చేపట్టడం పట్ల పీఆర్‌టీయూ టీఎస్ చిట్యాల మండల శాఖ అధ్యక్షుడు కంచరకుంట్ల సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎలుకరాజు ఆంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు.

బండవెల్లికి చెర్ల గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ల ఆయుధ పూజ

పాల్గొన్న గ్రామ సర్పంచ్ మడుగు శ్రీనయ్య



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: నవరాత్రి దసరా ఉత్సవాలలో భాగంగా వికారాబాద్ జిల్లా బండవెల్లికిచర్ల గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ లో ట్రాన్స్ఫార్మర్ల ఆయుధ పూజ శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మడుగు సీనయ్య, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో విద్యుత్ లైన్మెన్ మాధవరెడ్డి, శ్రీనివాస్, నర్సింలు, పంచాయతీ కార్యదర్శి వినయ్ కుమార్, ఉపాధ్యాయులు ప్రసాద్, సోలార్ ప్లాంట్ కోవటం. వెంకట్రాంరెడ్డి, గ్రామస్తులు విద్యుత్తు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో టిప్పర్ లారి డి ఒకరు వృత్తి





క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని ఘనాపూర్ గేట్ మూలమలుపులో రాములు రైస్ మిల్ సమీపంలో శుక్రవారం సాయంత్రం కంకర లోడుతో వెళ్తున్న టిప్పర్ లారీ ఢీకొని రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదానికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్నగర్ జిల్లా గాదిర్యాల్ గ్రామానికి చెందిన పకిరి మల్లిక్ (35) కుల్కచర్ల నుండి తన స్వగ్రామమైన గాధరాలకు వెళుతుండగా కంకర్ లోడుతో వెళ్తున్న టీఎస్ 13యుసి5888 నెంబర్ గల టిప్పర్ లారీ ఢీకొట్టడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. అతడు చికెన్ షాపు నిర్వహిస్తూ జీవనం సాగించేవారని పోలీసులు తెలిపారు. ఢీ కొట్టిన టిప్పర్ లారీని పోలీసులు అదుపులోనికి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావడంతో పకిరి మల్లిక్ అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలమునకు చేరుకున్న పోలీసులు పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి రమేష్ కుమార్ తెలిపారు.

శ్రీ మహాలక్ష్మీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారి

బుద్వేల్‌లో వైభవంగా నవరాత్రి ఉత్సవాలు..

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సురేష్ దంపతులు



గండిపేట్ : క్రైమ్ మిర్రర్: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ టీచర్స్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.6 వ రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమివ్వడంతో ఆలయంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు సురేష్ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ మహాలక్ష్మీదేవి ఆశీస్సులతో అందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని భక్తులు ప్రార్థించారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
8 | శనివారం | 17-10-2026

కూకట్‌పల్లిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

వడ్డేపల్లి రాజేశ్వరరావు నివాసంలో సంప్రదాయబద్ధంగా బతుకమ్మ సంబరాలు



కూకట్ పల్లి, అక్టోబర్ 16 (క్రైమ్ మిర్రర్) : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు కూకట్‌పల్లిలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు నివాసంలో ఆయన కుమార్తె కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో పండుగ సందడిని నింపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. పూల పండుగగా పేరుగాంచిన బతుకమ్మ వేడుకలు మహిళల్లో ఐక్యతను, ఆత్మీయతను పెంపొందిస్తూ పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చాయి.

పారిశుద్ధ్య కార్మికులకు దసరా పండుగ కానుకలు

సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజు సేవా స్ఫూర్తి



కూకట్‌పల్లి, అక్టోబర్ 16 (క్రైమ్ మిర్రర్) : శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ ఆస్బెస్టాస్ కాలనీకి చెందిన సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజు జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికుల పట్ల తనకున్న గౌరవం, మానవత్వాన్ని చాటుకుంటున్నారు. బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా విధి నిర్వహణలో భాగంగా ప్రజారోగ్య పరిరక్షణకు సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గత తొమ్మిదేళ్లుగా నూతన వస్త్రాలు, స్వీట్ బాక్సులు అందిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. పదో సంవత్సరంలోనూ ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగించడం విశేషం. తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత కోసం నిరంతరం సేవలందించే కార్మికుల శ్రమను గుర్తించి, వారికి పండుగ ఆనందాన్ని పంచడం అభినందనీయమని పలువురు పేర్కొంటున్నారు. సమాజం కోసం శ్రమించే కార్మికులకు గౌరవం, గుర్తింపు అందిస్తూ పొన్నాల నాగరాజు తన సేవా స్ఫూర్తితో పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే కార్మికుల సేవలు మరువలేనివి

నర్వ పవన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి కార్మికులకు దసరా చీరల పంపిణీ



కూకట్ పల్లి, అక్టోబర్ 16 (క్రైమ్ మిర్రర్) : విజయ దశమి (దసర) పండుగను పురస్కరించుకొని కెపిహెచ్‌బి కాలనీ 4వ ఫేజ్‌లో నర్వ పవన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు నర్వ పవన్ మాట్లాడుతూ కాలనీ పరిశుభ్రత కోసం, ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమించే పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. పారిశుద్ధ్య కార్మికుల కష్టాన్ని గుర్తించి, పండుగ సంతోషాన్ని వారితో పంచుకోవడమే నిజమైన దసరా అని, తమ ఫౌండేషన్ ద్వారా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు పారిశుద్ధ్య కార్మికులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కామేశ్వరరావు, వెంకటరమణ యాదవ్, తోట రమేష్, యాదవ రెడ్డి, రేవతి, నాగలక్ష్మి, స్వర్ణ, హరిబాబు, నాగార్జున, మంచాల సాయి, అరుణ్, సురేంద్ర, భరత్ తదితరులు పాల్గొన్నారు.

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న బిజెపి నాయకులు గట్టు మహేష్



ఎల్బీనగర్ అక్టోబర్ 16 (క్రైమ్ మిర్రర్) దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగామలక్‌పేట్‌లో శంకర్ నగర్ లో నెలకొల్పిన దుర్గాదేవి ఉత్సవాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి గట్టు మహేష్ కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందాల వినోద్ కుమార్, భాగ్యరేఖ,అక్షజ్, మోక్షిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో వైభవంగా బతుకమ్మ సంబరాలు



రామకృష్ణాపూర్, అక్టోబర్ 16 (క్రైమ్ మిర్రర్): తెలంగాణ సాంస్కృతిక వైభవానికి, ఆచార సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని నిర్వహించిన ఈ వేడుకలతో మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది.తెలంగాణ ఆడపడుచులు ప్రకృతిని పూజిస్తూ భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ గుడిసెల సంధ్యారాణి, వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మల చుట్టూ మహిళా కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది కలిసి చప్పట్లు కొడుతూ, నృత్యాలు చేస్తూ సంతోషంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది స్థానిక మహిళలు సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాల నడుమ కొనసాగించారు.



మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి,శేరి రాంరెడ్డి

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ ఆర్థిక శాఖ మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, కుల్కచర్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సేరి రాంరెడ్డి హైదరాబాదులోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పరిగి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి గురించి కార్యకర్తల యోగక్షేమాల గురించి ఈ భేటీలో చర్చించుకోవడం జరిగింది. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని వారికి ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించాలని హరీష్ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో పివిఆర్ కన్వెన్షన్ యజమాని జనార్దన్ రెడ్డి, చెల్లాపూర్ మాజీ సర్పంచ్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు



క్రైమ్ మిర్రర్, పాలకీడు : పాలకీడు మండలం మూసి ఒడ్డు సింగారం గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగుతున్నాయి. వేద పండితులు అన్నంబోట్ల ఫణి కుమార్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారు రోజుకొక అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. శుక్రవారం ఆరవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో అమ్మవారిని అలంకరించారు. గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలు లో గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై భజనలు, కోలాటాలు బతుకమ్మ ఆటపాటలతో వేడుకలు అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులు అందుకుంటున్నారు. ఆదివారం యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ!



క్రైమ్ మిర్రర్ యాదాద్రి భువనగిరి బ్యూరో: మండలంలోని పీపుల్ పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో ప్రతిభ చాటారు. ఈ నెల 10న నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి పోటీల్లో ఎర్ర సింధూర, ఎర్ర ఉమామహేశ్వరి, శ్రావణి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. శుక్రవారం సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి నల్గొండ జట్టు తరఫున ఈ ముగ్గురు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా సర్పంచ్ పూలనగారి నాగేశ్వరి అశ్విన్, ఉపసర్పంచ్ బకనగారి శ్రవణ్ ఏంఈఓ గురువవారావు, ప్రధానోపాధ్యాయురాలు శోభా, ఏఏపిసి అనిత పీడీ శ్రీదేవి,అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

ఎల్‌నినో నేపథ్యంలో నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి....: సీఎంసీ కమిషనర్ సృజన

క్రైమ్ మిర్రర్ సైబరాబాద్: ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం, నీటి లభ్యతపై పడే ప్రభావాలను దృష్టిలో ఉంచుకుని నీటిని పొదుపుగా వాడాలని, శుద్ధి చేసిన మురుగునీటి పునర్వినియోగాన్ని పెంచాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసీ) పిలుపునిచ్చింది.ఎస్ టీ పీ లను పూర్తి సామర్థ్యంతో నడిపి, శుద్ధి చేసిన నీటిని పార్కులు, ల్యాండ్‌స్కేపింగ్, మొక్కలకు నీరు పట్టడానికి వినియోగించాలని అధికారులకు సూచించింది. బిల్డర్లు, డెవలపర్లు నిర్మాణ పనులకు కూడా శుద్ధి చేసిన నీటిని వాడి తాజా నీటిపై ఒత్తిడి తగ్గించాలని కోరింది.అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాలు నీటి పొదుపు పద్ధతులు పాటించాలని, వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలను నిర్వహించాలని తెలిపింది. ప్రజలు లీకేజీలను వెంటనే సరిచేసి, నీటి వృథాను నివారించాలని విజ్ఞప్తి చేస్తూ, సుస్థిర సైబరాబాద్ కోసం అందరూ సహకరించాలని సిఎంసీ కోరింది.



దేవీ నవరాత్రులు ఆధ్యాత్మిక వాతావరణం లో జరుపుకోవాలి

నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్

కూకట్‌పల్లి, అక్టోబర్ 16 (క్రైమ్ మిర్రర్) : నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన అమ్మవారి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భరత్ నగర్ కాలనీలో నాగిరెడ్డి ఆహ్వానం మేరకు, మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్డులో తూము మనోజ్ ఆహ్వానం మేరకు, బాలాజీ నగర్‌లో కృష్ణ రాజ్‌పుత్ ఆహ్వానం మేరకు నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలకు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండి రమేష్ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికత, ఐకమత్యానికి ప్రతీకలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, భక్తులు, మహిళా నాయకురాళ్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 6వ రోజు ఘనంగా పూజలు

చిన్నపిల్లలకు నోటుబుక్కులు పంపిణీ చేసిన సాధుప్రతాప్ రెడ్డి



కూకట్ పల్లి, అక్టోబర్ 16 (క్రైమ్ మిర్రర్) : కూకట్ పల్లి నియోజకవర్గ బాలాజీ నగర్ డివిజన్ పరిధిలో శ్రీ దేవి శరన్నవరాత్రి 6వ రోజు సరస్వతి మత అవతారంలో అమ్మ వారు భక్తులకి దర్శనమించారు. ఆలయ కమిటీ చైర్మన్ సాధు ప్రతాప్ రెడ్డి సరస్వతీ దేవి సందర్భంగా చిన్న పిల్లలకు నోట్ బుక్స్, పెన్స్ సరస్వతీ మాత పూజ లో ఉంచి పిల్లలందరికీ అందజేశారు. అనంతరం సాధు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ హిందూ మతం లోని ముఖ్యమైన దేవతా మూర్తులలో సరస్వతి దేవి చదువుల తల్లిగా ఆరాధించబడుతుంది. ఈ దేవి త్రిమూర్తులలో ఒకరైన బ్రహ్మ దేవేరి, వేదాలు, పురాణాలలో విపులంగా సరస్వతీ నది కూడా ప్రస్తావించబడిందని అన్నారు. కొన్ని పురాణ గాథలు సరస్వతీ దేవి, సరస్వతీ నది చరిత్రలను అనుసంధానిస్తాయని, నవరాత్రి, వసంత పంచమి ఉత్సవాలలో సరస్వతీదేవి ఆరాధన ప్రముఖంగా జరుగుతుందని అన్నారు.

ఘనంగా కనకదుర్గ అమ్మవారి హోమం, కుంకుమార్చన

చిట్యాల క్రైమ్ మిర్రర్: చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని తిరుమలనాథ కాలనీలో దుర్గా కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి హోమం, కుంకుమార్చన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు, భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. నోట్‌బుక్స్ దాత మోర రామరాజు, నీలకంఠం లింగస్వామి, ఆరో వార్డు సభ్యురాలు చేకూరి కృష్ణవేణి, ఎనిమిదో వార్డు సభ్యుడు ఏదుల శ్రీనివాస్ రెడ్డి, మోర ధనంజయ, కమిటీ సభ్యులు మోర నరేష్, నూతి తిరుమలేష్, యాట లింగస్వామి, హరీష్, నూతి వెంకటేష్, మోర సురేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



ఖిల్లా బజార్ ఆంజనేయ స్వామి దేవాలయంలో దాండియా వేడుకలు..

శ్రీ ఆంజనేయ రమా సహిత సత్యనారాయణ స్వామి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహణ...

శనివారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో దాండియాను విజయవంతం చేయగలరు...

ఖిల్లా బజార్ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు...

దేవరకొండ టౌన్ అక్టోబర్ 16 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి...: దేవీ శరన్నవరాత్రుల భాగంలో ఆధ్యాత్మిక ఉత్సాహంలో భాగంగా మన దేవాలయ ప్రాంగణంలో శనివారం సాయంత్రం ఏడు గంటలకు దాండియా కార్యక్రమం నిర్వహించబడుతుందని ఖిల్లా బజార్ శ్రీ ఆంజనేయ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో దాండియా కార్యక్రమం వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ వేడుకలో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, భక్తి భావంతో దాండియా నృత్యం చేస్తూ అమ్మవారి ఆశీస్సులు పొందాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాము భక్తి శ్రద్ధలతో సంప్రదాయం తలపించేలా సంబరాలు, దాండియా నృత్యంతో ఆటపాటలతో ఆనందోత్సాహాల వేడుకలకు అందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుచున్నామని మీ రాకే మా ఆహ్వానానికి అందం... మీ భాగస్వామ్యమే ఈ వేడుకకు ఆనందం అని ఆలయ కమిటీ సభ్యులు అన్నారు ఈ కార్యక్రమం శనివారం సాయంత్రం ఏడు గంటలకు శ్రీ ఆంజనేయ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణం, ఖిల్లా బజార్, దేవరకొండ లో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. కావున దేవరకొండ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం తెలియజేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.



దసరా వేడుకలకు గ్రామ పంచాయతీ ప్రత్యేక ఏర్పాట్లు

పండుగకు ముందే పారిశుద్ధ్య పనులు ముమ్మరం

అంగడి బజార్, మైసమ్మ గద్దె వద్ద జేసీబీ, డోజర్‌తో శుభ్రతా పనులు

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టిన సర్పంచ్

క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: విజయదశమి (దసరా) పండుగను పురస్కరించుకొని గ్రామంలో ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు గ్రామ పంచాయతీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. పండుగ సందర్భంగా గ్రామస్తులు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా గ్రామంలోని అంగడి బజార్‌తో పాటు మైసమ్మ గద్దె పరిసర ప్రాంతాల్లో జేసీబీ, డోజర్ సహాయంతో విస్తృతంగా శుభ్రతా పనులు చేపట్టారు. పండుగ వేళ ప్రజల రాకపోకలకు ఆటంకాలు కలగకుండా, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేశారు.

భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక చర్యలు

దసరా పండుగ సమయంలో గ్రామంలోని ఆలయాలు, దేవతా గద్దెల వద్ద భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉండటంతో గ్రామ పంచాయతీ ముందస్తు జాగ్రత్తలు తీసుకుంది. ముఖ్యంగా అంగడి బజార్, మైసమ్మ గద్దె వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, పరిసరాలను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టింది. జేసీబీ, డోజర్ యంత్రాల సహాయంతో చెత్తాచెదారం తొలగించడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో స్థలాన్ని సమతలం చేశారు. పండుగకు వచ్చే భక్తులు సౌకర్యవంతంగా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారులు, గుడి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టారు. ప్రజలు, భక్తులు ఒకచోట గుమిగూడే ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ, పండుగ వాతావరణానికి అనుగుణంగా గ్రామాన్ని సిద్ధం



చేస్తున్నారు.

పనులను పర్యవేక్షించిన సర్పంచ్, పాలకవర్గ సభ్యులు

గ్రామంలో దసరా ఉత్సవాలు ప్రశాంతంగా, వైభవంగా జరిగేలా గ్రామ పంచాయతీ పాలకవర్గం సమన్వయంతో ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్‌తో పాటు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, దసరా ఉత్సవ కమిటీ సభ్యులు, పంచాయతీ సిబ్బంది శుభ్రతా పనుల్లో పాల్గొని పనుల పురోగతిని దగ్గరుండి పర్యవేక్షించారు. పండుగ సందర్భంగా ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. గ్రామస్తులు, భక్తులు పండుగ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటూనే పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని సూచించారు.

సమన్వయంతో ముందుకు సాగుతున్న ఉత్సవ కమిటీ

దసరా పండుగను విజయవంతంగా నిర్వహించడంలో గ్రామ పంచాయతీ పాలకవర్గంతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తుల భాగస్వామ్యం కీలకంగా నిలుస్తోంది. పండుగకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం వెల్లివిరిసేలా అందరూ సమన్వయంతో పనిచేస్తున్నారు. గ్రామ ప్రజలు, భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో దసరా వేడుకలను జరుపుకోవాలని గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆకాంక్షించింది. పండుగను సంతోషంగా, ఐకమత్యంతో జరుపుకోవడంతో పాటు గ్రామ పరిశుభ్రతను కాపాడుకోవాలని పిలుపునిచ్చింది.

పాల్గొన్నవారు వీరే..

ఈ శుభ్రతా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్‌తో పాటు పాలకవర్గ సభ్యులు మహమ్మద్ బిన్ అలీ, నల్ల బుగ్గ సమ్మయ్య, పడాల రాజమౌళి, చీర్లవంచ చంద్రశేఖర్, కొండపల్లి రాములు పాల్గొన్నారు. అలాగే దసరా ఉత్సవ కమిటీ సభ్యులు దాగం సంతు, నేనేలాగట్టయ్య, కడార్ల నాగరాజు, మల్లయ్యతో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది కుతుబ్, అంజి, బిక్షపతి, గ్రామస్తులు పాల్గొని శుభ్రతా పనులకు సహకరించారు. పండుగ వేళ గ్రామ పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ, భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు గ్రామ పంచాయతీ చేపట్టిన ఈ చర్యలు గ్రామస్తుల దృష్టిని ఆకర్షించాయి.

జిల్లాలో 'పీఎం రహత్' పక్కాగా అమలు చేయాలి

ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్

మంచిర్యాల అక్టోబర్16 (క్రైమ్ మిర్రర్): రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణమే ఉచితంగా అత్యవసర వైద్యం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'ప్రధానమంత్రి రహత్' (పీఎం రోడ్డు ప్రమాద బాధితుల హాస్పిటలైజేషన్ అండ్ అస్యూరెన్స్) పథకాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ అధికారులను ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో శుక్రవారం ఈ పథకం అమలు తీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతేడాది ఫిబ్రవరి 13న ప్రధానమంత్రి ప్రారంభించిన ఈ పథకం ద్వారా ఏ రోడ్డుపై ప్రమాదం జరిగినా బాధితుడిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడడమే ప్రధాన లక్ష్యమన్నారు. ప్రమాదం జరిగిన మొదటి గంటలోపే అత్యవసర వైద్య సదుపాయాలు అందిస్తారని తెలిపారు. బాధితుల వద్ద డబ్బులు లేకపోయినా ప్రభుత్వ పరంగా రూ. 1.50 లక్షల వరకు రూపాయి ఖర్చు లేకుండా నగదు రహిత చికిత్స అందిస్తారని స్పష్టం చేశారు. ప్రమాదం జరిగిన రోజు నుంచి ఏడు రోజుల పాటు ఈ వైద్య సేవలు ఉచితంగా లభిస్తాయని చెప్పారు.



సమన్వయంతో ముందుకు వెళ్లాలి..

ఈ పథకంలో భాగంగా జిల్లాలోని 4 ప్రభుత్వ, 5 ప్రైవేటు ఆసుపత్రుల్లో క్రిటికల్ కేర్ చికిత్సలు అందించేందుకు వైద్యులు, యాజమాన్యాలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. పోలీస్, వైద్య ఆరోగ్య, రవాణా శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసేలా పక్కా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే ఉచిత హెల్ప్‌లైన్ నంబరు 112 కు సమాచారం అందించేలా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా రాజీవ్ ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్లు సత్యనారాయణ, రాకేష్, పీఎం రహత్ కౌన్సిలర్ శ్రీనివాస్, జిల్లా మాస్ మీడియా అధికారులు బుక్క వెంకటేశ్వర్లు, వెంకటసాయి తదితరులు పాల్గొన్నారు.

కాటేదాన్ వాసవి ఆలయంలో వైభవంగా శరన్నవరాత్రి వేడుకలు

గండిపేటక్రైమ్ మిర్రర్: కాటేదాన్‌లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యకు అధిదేవత అయిన సరస్వతీ దేవి సన్నిధిలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం విశేషంగా నిలిచింది.



తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి ఆలయానికి చేరుకుని పూజల్లో పాల్గొన్నారు. చిన్నారులు విద్యాబుద్ధులతో, జ్ఞానసంపదతో ఉన్నత స్థాయికి ఎదగాలని భక్తులు అమ్మవారిని ప్రార్థించారు. ఆలయ ప్రాంగణంలో భక్తి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు సోమ శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి కొండా కృష్ణయ్య గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ అర్థం శ్రీనివాసులు గుప్తా పాల్గొన్నారు. అలాగే ఆర్యవైశ్య సంఘం పెద్దలు రంగ ప్రభాకర్ గుప్తా, వీరబొమ్మ లింగయ్య గుప్తా, సంఘం అధ్యక్షుడు చెవ్వ రవీందర్ గుప్తా, పొదుపు సంఘం అధ్యక్షుడు సరాబు అనంతం గుప్తా, కలకొండ రామలింగయ్య గుప్తా, కుంచకూరి పుల్లయ్య గుప్తా, సోమ అశోక్ గుప్తా, గుడిపల్లి శేఖర్ గుప్తా, మేడిశెట్టి రమేష్ గుప్తా, ఓరుగంటి మల్లేష్ గుప్తా, వనమాల సురేష్ గుప్తా, సంపత్ కుమార్ గుప్తా, చిగుళ్లపల్లి సత్యనారాయణ గుప్తా, గంగోల వెంకటేష్ గుప్తా, గుడిపల్లి రవీందర్ గుప్తా, వలకొండ విజయకుమార్ గుప్తా, యల్లా బాలరాజ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి.



బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా గర్గుల మోహన్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16 (క్రైమ్ మిర్రర్): భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో మేడ్చల్ మల్కాజ్ గిరి (అర్బన్)కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా గర్గుల మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షుడు గిరి వర్ధన్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ సమక్షంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గర్గుల మోహన్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు నాపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ పదవి రావడానికి కారణమైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఘన విజయం తథ్యం



నూతనకల్ (క్రైమ్ మిర్రర్): త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు తథ్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లో నిర్వహించిన నలగొండ, ఖమ్మం,వరంగల్, పట్టభద్రుల (మీజ) ఉచిత ఓటర్ నమోదు సహాయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులందరూ ఓటు హక్కు పొందేలా కార్యకర్తలు బాధ్యత తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈనాటి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట మల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, సర్పంచులు పాండవుల లింగయ్య, గుగులోత్ కృష్ణా నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, మండల నాయకులు నకెరకంటి వెంకన్న,ఇరుగు కిరణ్,బొలక సైదులు యాదవ్,యాస పుల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీలోకి గాయత్రి నగర్ డివిజన్ నాయకులు చేరిక!

పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్

కూకట్ పల్లి, అక్టోబర్ 16 (క్రైమ్ మిర్రర్) : హైదరాబాద్ లో జనసేన పార్టీ జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, జాయినింగ్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో, జనసేన పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి కూకట్ పల్లి నియోజకవర్గం గాయత్రి నగర్ డివిజన్ కి చెందిన తుంగం శ్రీనివాసరావు, పొట్నూరు శ్రీనివాసరావు జనసేన పార్టీలో చేరారు. వారిని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీ విధి-విధానాలపై విశ్వాసం వ్యక్తం చేస్తూ పార్టీ కండువా కప్పుకున్న నూతన సభ్యులకు నియోజకవర్గం లో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని, జనసేన సైనికులుగా ప్రజా సేవలో అందరూ ఐక్యంగా ముందుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, జాయినింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 శనివారం 17-10-2026

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి

క్యాతనపల్లి, బెల్లంపల్లిలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ కుమార్ దీపక్

దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు



మంచిర్యాల అక్టోబర్ 16 (క్రైమ్ మిర్రర్): అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా శుక్రవారం క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 2, 3, 18 వార్డులతో పాటు బెల్లంపల్లి మున్సిపాలిటీలోని 25, 12, 13 వార్డుల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. క్యాతనపల్లిలో తహశీల్దార్ సతీష్, బెల్లంపల్లిలో తహశీల్దార్ కృష్ణతో కలిసి ప్రత్యేక శిబిరాల నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 15, 16 తేదీల్లో జిల్లావ్యాప్తంగా ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వలస వెళ్లినవారు, ఒకటికంటే ఎక్కువ చోట్ల ఓటు నమోదైనవారు, మృతి చెందిన ఓటర్ల వివరాలను పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. పొరపాటున అర్హుల పేర్లు తొలగితే ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, ఓటరు పేరును తొలగించేందుకు ఫారం-7 ద్వారా దరఖాస్తు చేయాల్సి ఉంటుందని వివరించారు.అక్టోబరు 1 నాటికి 18 ఏళ్లు పూర్తిచేసుకున్నవారిని ఓటర్లుగా నమోదు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మ్యాపింగ్ కాని, లోపాలున్న జాబితాలోని సుమారు 1.70 లక్షల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయగా, ఇప్పటివరకు 1.64 లక్షల మంది నుంచి ధ్రువపత్రాలు స్వీకరించినట్లు వెల్లడించారు. నిర్ణీత గడువులోగా సవరణ ప్రక్రియను పూర్తి చేసి తుది ఓటరు జాబితాను సిద్ధం చేస్తామన్నారు. ప్రత్యేక శిబిరాల సమయంలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు) కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారని, ఓటర్లు తమ సందేహాలు, అభ్యంతరాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

దుర్గామాత పూజలు.. దసరా బతుకమ్మ ఏర్పాట్లు

పోలింగ్ కేంద్రాల తనిఖీకి ముందు క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని కలెక్టర్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బతుకమ్మ, దసరా పండుగలను ప్రజలందరూ ప్రశాంతంగా, సామరస్యంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. పండుగల సందర్భంగా మున్సిపాలిటీలు, గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టడంతోపాటు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దసరా మండపాల ఏర్పాటుకు సంబంధించి పోలీసు, రెవెన్యూ, విద్యుత్తు శాఖల నుంచి నిబంధనల ప్రకారం అనుమతులు జారీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.





సరస్వతి దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

శ్రీశ్రీ శంకరానంద స్వామి ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం

క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:- యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి ఆశ్రమంలో దుర్గాదేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శ్రీ శ్రీ శంకరానంద స్వామి ఆధ్వర్యంలో అమ్మవారు సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు శ్రీ శంకరానంద స్వామి విద్యార్థులకు, చిన్నారులకు బీజాక్షరాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ అదృశ్యం

కుమార్తె ఇంటికి వెళ్లి తిరిగిరాని వృద్ధురాలు



బాలానగర్, అక్టోబర్ 16 (క్రైమ్ మిర్రర్) : సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్‌లోని వినాయక్ నగర్‌కు చెందిన 60 ఏళ్ల కె. ఇందిర అదృశ్యమయ్యారు. ఈ నెల 16వ తేదీ ఉదయం తన చిన్న కుమార్తె ఇంటికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఘటనపై ఆమె కుమార్తె నల్లబోతుల స్నేహ బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. కె. ఇందిర ఈ నెల 16వ తేదీ ఉదయం సుమారు 8:30 గంటలకు ఇంటి నుంచి బయలుదేరారు. అయితే, ఆమె వెళ్లాల్సిన ప్రదేశానికి చేరుకోకపోవడంతో పాటు ఇంటికి కూడా తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు. ఫిర్యాదు స్వీకరించిన బాలానగర్ పోలీసులు వివరాలను వెల్లడిస్తూ, ఆమె ఆచూకీ తెలిసిన వారు సమాచారం అందించాలని కోరారు. ఆమెకు సంబంధించిన సమాచారం తెలిసినా వెంటనే బాలానగర్ పోలీస్ స్టేషన్ నంబర్ 8712663209 లేదా బాలానగర్ ఎస్‌హెచ్‌ఓ నంబర్ 8712663200కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. మహిళ ఆచూకీ గుర్తించి ఆమెను కుటుంబ సభ్యుల వద్దకు చేర్చేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

పంటల తరలింపునకు సహకరించాలి

ఆటంకాలు సృష్టిస్తే లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు రద్దు: కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల అక్టోబర్ 16 (క్రైమ్ మిర్రర్): జిల్లాలో పత్తి, వరి కొనుగోళ్లు, రవాణా ప్రక్రియ సజావుగా సాగేందుకు లారీల యజమానులు, లారీ అసోసియేషన్ ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ కుమార్ దీపక్ కోరారు. శుక్రవారం ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన సమయంలో లారీలను అందుబాటులో ఉంచి, పంట ఉత్పత్తులను సకాలంలో తరలించాలని సూచించారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కొనుగోళ్లు, రవాణాకు ఎలాంటి ఆటంకాలు కలిగించరాదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి రవాణాకు అడ్డంకులు సృష్టిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే లైసెన్సులు, వాహన రిజిస్ట్రేషన్ల రద్దుకు చర్యలు చేపడతామని తెలిపారు.రవాణా కొరత తలెత్తకుండా అవసరాన్ని బట్టి ఇతర ప్రాంతాల నుంచి లారీలను జిల్లాకు అనుమతిస్తామని పేర్కొన్నారు. లారీ యజమానులు, అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా యంత్రాంగానికి సహకరించి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు.

ఘనంగా ఏపీ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ల పాసింగ్ అవుట్ పరేడ్

- ప్రజాసేవలో వృత్తి నైపుణ్యం, ధైర్యం, నిజాయితీతో విధులు నిర్వర్తించాలి: ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా

- శిక్షణలో ప్రతిభ కనబరిచిన అధికారులకు ట్రోఫీలు ప్రదానం



గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సబ్ ఇన్‌స్పెక్టర్ల పాసింగ్ అవుట్ పరేడ్ శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా హాజరై శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ చేమకూర శ్రీధర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, తెలంగాణ పోలీస్ అకాడమీ కోర్సు డైరెక్టర్ డి. మురళీధర్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యంతో సవాళ్లను అధిగమించాలి- ముఖేష్ కుమార్ మీనా

శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులు తమ కఠోర శ్రమ, క్రమశిక్షణ, వృత్తిపరమైన నైపుణ్యంతో ప్రభుత్వానికి, తమ కుటుంబాలకు గర్వకారణంగా నిలవాలని ముఖ్య అతిథి ముఖేష్ కుమార్ మీనా ఆకాంక్షించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో విధులు నిర్వహించే సమయంలో అనేక సవాళ్లు, ఒత్తిళ్లు ఎదురవుతాయని, అయితే తగిన పరిజ్ఞానం, నైపుణ్యం, ఆత్మవిశ్వాసం ఉంటే ఎలాంటి సమస్యనైనా సమర్థవంతంగా అధిగమించవచ్చని పేర్కొన్నారు. తెలంగాణ పోలీస్ అకాడమీలో పొందిన శిక్షణను విధి నిర్వహణలో సమర్థవంతంగా వినియోగించుకోవాలని, తమలోని బలాలు, బలహీనతలను గుర్తించి నిరంతరం మెరుగుపరుచుకోవాలని సూచించారు. ప్రతి అధికారి వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ, వృత్తిపరమైన ప్రమాణాలను ఎల్లప్పుడూ కాపాడుకోవాలని అన్నారు. ప్రజలు, సిబ్బంది ఎదుర్కొనే సమస్యలు, ఫిర్యాదుల పట్ల అధికారులు సున్నితంగా స్పందించాలని, కార్యాలయాల్లో ప్రశాంతంగా వ్యవహరిస్తూ ఇతరుల అభిప్రాయాలను ఓపికగా వినాలని సూచించారు. సమస్యలను పూర్తిగా అర్థం చేసుకొని, పరిస్థితులకు అనుగుణంగా తగిన నిర్ణయాలు తీసుకోవడం ద్వారా సమర్థవంతమైన పరిపాలన అందించవచ్చని తెలిపారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖకు ప్రభుత్వానికి చట్టబద్ధమైన ఆదాయాన్ని సమకూర్చడం, అక్రమ మద్యం మరియు నిషేధిత పదార్థాల కార్యకలాపాలను నియంత్రించడం, ప్రజారోగ్యానికి హాని కలిగించే అక్రమాలను అరికట్టడం వంటి కీలక బాధ్యతలు ఉన్నాయని వివరించారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా నిరోధించడం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రజల ఆరోగ్యం, సమాజ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ధైర్యం, నిజాయితీ, క్రమశిక్షణ, బాధ్యతతో ప్రజాసేవలో వృత్తి నిపుణులుగా ఎదగాలని శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులకు సూచించారు.

సమగ్ర శిక్షణతో విధులకు సిద్ధమైన సబ్ ఇన్‌స్పెక్టర్లు

తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ తరఫున కోర్సు డైరెక్టర్ డి. మురళీధర్, ఐపీఎస్, శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులకు అభినందనలు తెలిపారు. శిక్షణ సమయంలో అధికారులకు అవసరమైన వసతులు, శిక్షణా సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు.

ప్రస్తుత సమాజంలో యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టడం వంటి అంశాల్లో ఎక్సైజ్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ఈ నేపథ్యంలో నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టంపై అవగాహనతో పాటు, విధి నిర్వహణకు అవసరమైన వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించేలా శిక్షణ అందించినట్లు వివరించారు.

ప్రతిభకు పట్టం.. విజేతలకు ట్రోఫీలు ప్రదానం

పాసింగ్ అవుట్ పరేడ్ సందర్భంగా శిక్షణలో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన అధికారులకు ముఖ్య అతిథి ముఖేష్ కుమార్ మీనా ట్రోఫీలు అందజేశారు. బెస్ట్ ఇన్ ఫైరింగ్ జి. హరికృష్ణ, బెస్ట్ అవుట్‌డోర్ సబ్జెక్ట్స్ కె. తేజస్వర రెడ్డి, బెస్ట్ ఇండోర్ సబ్జెక్ట్స్ ఛ. లావణ్య రాజిత, ఆల్‌రౌండర్ అవార్డు జి. జ్ఞాన ప్రసన్న లక్ష్మి, శిక్షణ మొత్తంలో అన్ని విభాగాల్లో ప్రతిభ కనబరచడంతో పాటు, పాసింగ్ అవుట్ పరేడ్‌కు కమాండర్‌గా వ్యవహరించిన జి. జ్ఞాన ప్రసన్న లక్ష్మి ఆల్‌రౌండర్‌గా నిలిచి ట్రోఫీ అందుకున్నారు.

ఉత్తమ ఫ్యాకల్టీ, శిక్షణ సిబ్బందికి పురస్కారాలు..

శిక్షణ విజయవంతంగా నిర్వహించడంలో విశేష కృషి చేసిన ఫ్యాకల్టీ సభ్యులు, వైద్యాధికారులు, అవుట్‌డోర్ శిక్షకులు, ఇతర సిబ్బందిని ఈ సందర్భంగా పురస్కారాలతో సత్కరించారు. ఉత్తమ ఫ్యాకల్టీ, శిక్షణా సేవలకు గుర్తింపుగా కె. నరహరి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె. ధనజ, బి. వరలక్ష్మి, యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి, ఏఈఎస్ ఎం. వినీషా, అవుట్‌డోర్ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ వై. రాంబాబు, బి. కృష్ణ, డీఎస్పీ, కె. స్వామి, డీఎస్పీ, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ చైతన్య గౌడ్‌లతో పాటు ఇతర సిబ్బందికి పురస్కారాలు అందజేశారు.

ఉన్నతాధికారులకు జ్ఞాపికలతో సత్కారం...

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ముఖేష్ కుమార్ మీనా, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ చేమకూర శ్రీధర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ అకాడమీ తరఫున జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డిప్యూటీ డైరెక్టర్లు డి. మురళీధర్, ఐపీఎస్, ఎన్. వెంకటేశ్వర్లు, కె.ఆర్.కె. ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్లు, డీఎస్పీలు, ఇతర అకాడమీ సిబ్బంది, శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అధికారుల క్రమశిక్షణ, ప్రతిభను ప్రతిబింబించిన పాసింగ్ అవుట్ పరేడ్ వేడుక ఘనంగా ముగిసింది.

శంకర్‌పల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ భానురి వెంకట్రాంరెడ్డి కన్నుమూత

పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య



క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి: శంకర్‌పల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ భానురి వెంకట్రాంరెడ్డి కన్నుమూశారు. ఆయన మరణవార్త తెలుసుకున్న చేవెళ్ల పార్లమెంట్ మాజీ సభ్యుడు గడ్డం రంజిత్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి వెంకట్రాంరెడ్డి నివాసానికి చేరుకున్నారు. ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెబుతూ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వెంకట్రాంరెడ్డి మృతి పట్ల పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు బొల్లారం వెంకట్రెడ్డి, సత్యం, వైస్ చైర్మన్ పార్శి బాలకృష్ణ, శంకర్‌పల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రమౌళి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొని భానురి వెంకట్రాంరెడ్డికి నివాళులర్పించారు.

దుర్గామాత ఆలయాల్లో ఉప్పల వెంకటేష్ ప్రత్యేక పూజలు

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కల్వకుర్తి పట్టణంలోని పలు ఆలయాల్లో ధనలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గామాత అమ్మవారికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, హనుమాన్ దేవాలయం, తిలక్ నగర్‌లోని దుర్గామాత ఆలయం, పోచమ్మ దేవాలయం వద్ద ఉన్న దుర్గామాత ఆలయాల్లో అమ్మవారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.